జాతీయ తెలుగు దినపత్రిక RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

PUBLISHED: TG & AP సంపుటి : 1 సంచిక: 141 శుక్రవారం 17 అక్టోబరు- 2025 పేజీలు : 8 వెల 2 /-

Published from : Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

## నన్నూరు సభ వేదికగా...

# వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని మోదీ

## ఏపీలో రూ.13,429 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రధాని..



- కర్నూలు జిల్లాలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన
- మొత్తం రూ.13,340 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం
- రూ.9,449 కోట్లతో కొత్త ప్రాజెక్టులకు శంకుస్థాపన
- ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్లకు గ్రీన్ సిగ్నల్
- పలు రహదారి, రైల్వే, గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టులు ప్రారంభం
- పూర్తయిన పనులను జాతికి అంకితం చేసిన ప్రధాని

2 లో

## భారతీయుడి క్షేమం కోసం దేవుని వేడుకున్న మోదీ



శ్రీశైలం, అక్టోబర్ 16(సందేశం టైమ్స్) : భారత ప్రధాని నరేంద్ర మోదీ గురువారం ఆంధ్రప్రదేశ్ పర్యటనలో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో కలిసి ప్రధాని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్యటనతో శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న నాలుగో భారత ప్రధానిగా నరేంద్ర మోదీ నిలిచారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, పీవీ నరసింహారావు ఈ ఆలయాన్ని సందర్శించారు.

## ప్రగతి వేగం పెంచడంలో ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు: సీఎం చంద్రబాబు

### కర్నూలు సభలో ప్రధాని మోదీపై సీఎం చంద్రబాబు ప్రశంసలు




**డబుల్ ఇంజన్ సర్కార్‌తో ఏపీకి పెట్టుబడుల వెల్లువన్న ముఖ్యమంత్రి**

**జీఎస్టీ 2.0తో ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.15 వేల ఆదా అని వెల్లడి**

**కేంద్రం సహకారంతోనే సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయన్న సీఎం**

**త్వరలోనే రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీరాష్ట్రంలో రూ.13,429 కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శ్రీకారం**

అమరావతి, అక్టోబర్ 16(సందేశం టైమ్స్) : ఎన్డీఏ డబుల్ ఇంజన్ సర్కార్ తో ఆంధ్రప్రదేశ్ కు రెట్టింపు ప్రయోజనాలు దక్కుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు వస్తున్నాయని అన్నారు. గురువారం కర్నూలులో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్, బచత్ ఉత్సవ్ బహిరంగ సభలో సీఎం ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో దేశ ప్రగతి వేగాన్ని పెంచటంలో ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారని సీఎం ప్రశంసించారు. మిగతా 2లో...

## మోదీ ఒక కర్మయోగి.. ఆయన రెండు తరాలను నడుపుతున్నారు: పవన్ కల్యాణ్





**ప్రధాని మోదీపై పవన్ కల్యాణ్ ప్రశంసల వర్షం ఫలితం ఆశించని కర్మయోగి మోదీ అని కితాబు కూటమి ప్రభుత్వం కనీసం 15 ఏళ్లు కొనసాగాలని ఆకాంక్ష**

## ప్రభుత్వ కొనసాగింపుతో ఏపీ నెంబర్ వన్ కావడం గ్యారంటీ: మంత్రి నారా లోకేశ్

**ఏపీపై ప్రధానికి అపారమైన ప్రేమ.. అడిగినవన్నీ ఇస్తున్నారన్న లోకేశ్ నన్నూరులో "సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్" బహిరంగ సభ**

**ప్రధాని మోదీపై నారా లోకేశ్ ప్రశంసలు**



అమరావతి, అక్టోబర్ 16(సందేశం టైమ్స్) : స్థిరమైన ప్రభుత్వం కొనసాగితేనే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమని, ప్రధానిగా నరేంద్ర మోదీ వరుసగా మూడోసారి బాధ్యతలు చేపట్టడం వల్లే భారతదేశం ప్రపంచంలో పదో స్థానం నుంచి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం నన్నూరు చెక్‌పోస్ట్ సమీపంలో నిర్వహించిన "సూపర్ జీఎస్టీ–సూపర్ సేవింగ్స్" బహిరంగ సభలో లోకేశ్ ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హాజరయ్యారు. మిగతా 2లో...

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సభకు భారీగా తరలి వెళ్లిన జనం



కర్నూలు, అక్టోబర్ 16(సందేశం టైమ్స్) : సూపర్ జివిస్టి సూపర్ సేవింగ్స్ ప్రధాని నరేంద్ర మోడీ బహిరంగ సభకు కోడుమూరు మండల ప్రజలు భారీ సంఖ్యలో బయలుదేరారు. మిగతా 2లో...

## మిథున్ రెడ్డి యూఎస్ టూర్ అనుమతిపై తీర్పు రిజర్వ్ చేసిన కోర్టు



అమరావతి, అక్టోబర్ 16(సందేశం టైమ్స్) : మద్యం కేసులో నిందితుడు, వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అమెరికా పర్యటనకు అనుమతించాలని దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టులో గురువారం వాదనలు ముగిశాయి. ఈ పిటిషన్‌పై తీర్పును శుక్రవారం వెలువరిస్తామని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ప్రకటించారు. మద్యం కేసులో నిందితుడిగా ఉన్న మిథున్ రెడ్డి ఇటీవల బెయిల్‌పై రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి విడుదలైన సంగతి తెలిసిందే. మిగతా 2లో...

## భవానీ దీక్ష విరమణల షెడ్యూల్ ప్రకటించిన ఇంద్రకీలాద్రి దేవస్థానం



విజయవాడ,అక్టోబర్ 16(సందేశం టైమ్స్) : విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం 2026 నూతన క్యాలెండర్‌ని ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ ఇవాళ(గురువారం) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భవానీ దీక్షా విరమణల షెడ్యూల్ విడుదల చేశారు. ఈ నెల 23వ తేదీన గాజుల అలంకారంలో దర్శనమివ్వనున్నారు దుర్గమ్మ. ఈ నేపథ్యంలో చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ మీడియాతో మాట్లాడారు. ఈ నెల 19వ తేదీన ధన త్రయోదశి సందర్భంగా శ్రీ మహాలక్ష్మి యాగం, 20వ తేదీన దీపావళి సందర్భంగా శ్రీ ధనలక్ష్మి పూజ, దీపాలంకరణ, బాణాసంచా వెలిగించడం అనంతరం రాత్రి 7 గంటల నుంచి అమ్మవారి ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలన్నీ కవాట బంధనం చేస్తున్నట్లు వివరించారు.

## హైటెక్ సిటీతో హైదరాబాద్..

# గూగుల్‌తో విశాఖ అభివృద్ధి

## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

### - గూగుల్ సంస్థ విశాఖకు రాకపై హర్షం



అమరావతి, అక్టోబర్ 16(సందేశం టైమ్స్): హైటెక్ సిటీతో నాడు హైదరాబాద్... గూగుల్‌తో నేడు విశాఖ అభివృద్ధి చెందుతుందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దార్శనికతకు ఇదొక నిదర్శనమన్నారు. గురువారం ఎమ్మెల్యే పరిటాల సునీత తన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... మిగతా 2లో...

మొదటి పేజీ తరువాయి

## నన్నూరు సభ వేదికగా...
## వేల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించిన ప్రధాని మోదీ

ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు భారీ ఊతం లభించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రంలో ఏకంగా రూ. 13,340 కోట్ల విలువైన పలు కీలక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. కర్నూలు జిల్లా నన్నూరు వద్ద నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' సభ వేదికగా ఆయన ఈ అభివృద్ధి పనులను లాంఛనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో భాగంగా, ప్రధాని మోదీ రూ. 9,449 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపన చేయగా, మరో రూ. 1,704 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఇప్పటికే నిర్మాణం పూర్తయిన రూ. 2,276 కోట్ల విలువైన పనులను ఆయన జాతికి అంకితం చేశారు.

రాయలసీమ అభివృద్ధికి పెద్దపీట

కొత్తగా శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులలో రాయలసీమ అభివృద్ధికి కీలకమైన ఓర్వకల్లు, కొప్పర్తి ఇండస్ట్రియల్ కారిడార్‌లు ఉన్నాయి. వీటి నిర్మాణానికి రూ. 4,920 కోట్లు కేటాయించారు. కర్నూలులో విద్యుత్ మౌలిక వసతుల బలోపేతానికి రూ. 2,880 కోట్లతో ఏర్పాటు చేయనున్న విద్యుత్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థకు కూడా ప్రధాని పునాదిరాయి వేశారు. వీటితో పాటు, రూ. 960 కోట్లతో సబ్బవరం-షీలానగర్ గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారికి, రూ. 493 కోట్లతో కొత్తవలస-విజయనగరం మధ్య నాలుగో రైల్వే లైన్‌కు, రూ. 184 కోట్లతో పెందుర్తి-సింహాచలం నార్త్ మధ్య రైల్వే ఫ్లైఓవర్ లైన్‌కు శంకుస్థాపన చేశారు.

ప్రారంభమైన, జాతికి అంకితమైన ప్రాజెక్టులు

ప్రధాని మోదీ తన పర్యటనలో భాగంగా పలు పూర్తయిన ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. రూ. 286 కోట్లతో నిర్మించిన కడప-నెల్లూరు-చునియంపల్లి రహదారులను, రూ. 593 కోట్లతో పూర్తి చేసిన పీలేరు-కాలూరు సెక్షన్ నాలుగు లేన్ల రహదారిని ప్రారంభించారు. అంతేకాకుండా, రూ. 546 కోట్ల విలువైన కొత్తవలస-కోరాపుట్ రైల్వే డబ్లింగ్ పనులను, రూ. 1,730 కోట్లతో నిర్మించిన శ్రీకాకుళం-అంగుల్ సహజవాయువు పైప్‌లైన్‌ను ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో పారిశ్రామిక, రవాణా రంగాలకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని అధికారులు తెలిపారు.

## మోదీ ఒక కర్మయోగి.. ఆయన రెండు తరాలను నడుపుతున్నారు: పవన్ కల్యాణ్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఏ విధమైన ఫలితాలూ ఆశించకుండా దేశం కోసం పనిచేసే ఒక కర్మయోగి అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొనియాడారు. దేశ సేవే లక్ష్యంగా ప్రధాని ముందుకు సాగుతున్నారని ఆయన ప్రశంసించారు. కర్నూలు శివారు నన్నూరు వద్ద నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ప్రధాని మోదీ కేవలం దేశాన్ని మాత్రమే కాకుండా, ఏకంగా రెండు తరాలను ముందుకు నడిపిస్తున్నారు. ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాలతో దేశం తలెత్తుకునేలా చేశారు. భారత పతాకానికి ఉన్న పౌరుషంలాగే, ప్రపంచ పటంలో దేశ ప్రతిష్ఠను ఆయన నిలబెట్టారు" అని అన్నారు. కూటమి బలోపేతంపై కూడా పవన్ కీలక వ్యాఖ్యలు చేశారు. "మన కూటమి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తట్టుకుని నిలబడాలి. కనీసం 15 ఏళ్లకు తక్కువ కాకుండా బలంగా కొనసాగాలి" అని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక తరం భవిష్యత్తు కోసం ఆలోచించే గొప్ప నాయకుడని కీర్తించారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు నాయకత్వంలో తామంతా సమష్టిగా పనిచేస్తామని, రాబోయే తరాల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కృషి చేస్తామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ సభకు భారీగా తరలి వెళ్లిన జనం

టిడిపి మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు గంగాధర్ నాయుడు ఆధ్వర్యంలో ప్రతి గ్రామం నుంచి అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. మండలంలో 177 బస్సులతో పొదుపు సంఘం మహిళలు, గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు, రైతులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. కేడీసీసీబీ చైర్మన్ వర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే దస్తగిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి పెద్ద ఎత్తున జనాలని సమీకరించాలని అధికారులను ఆదేశించారు. మండల కార్యదర్శి వెంకటగిరి రాజు ఆధ్వర్యంలో కోడుమూరు నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరారు. మండలంలో అధిక సంఖ్యలో బస్సులను ఏర్పాటు చేయడం, బస్సుల పంపిణీ, భద్రతా ఏర్పాట్లు టిఫిన్స్, భోజనాలు వంటి సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి తెలిపారు.

## ప్రగతి వేగం పెంచడంలో
## ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారు: సీఎం చంద్రబాబు

మోదీ 21వ శతాబ్దపు నేత

ప్రధాని నరేంద్ర మోదీని '21వ శతాబ్దపు నేత'గా అభివర్ణించిన చంద్రబాబు, ఆయన నాయకత్వ పటిమను కొనియాడారు. ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 ఏళ్ల ప్రజాసేవను పూర్తి చేసుకున్న మోదీకి అభినందనలు తెలిపారు. తాను ఎందరో ప్రధానులను చూశానని, కానీ మోదీలా విశ్రాంతి లేకుండా అంకితభావంతో పనిచేసే ప్రగతిశీల నేతను చూడలేదని అన్నారు. "సరైన సమయంలో, సరైన చోట, సరైన నేతగా ప్రధాని స్థానంలో మోదీ ఉన్నారు. ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు దేశానికి గేమ్ చేంజర్లుగా మారాయి," అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. మోదీ సంకల్పం వల్లే 11 ఏళ్ల క్రితం 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ నేడు ప్రపంచంలో 4వ స్థానానికి చేరిందని, 'వికసిత్ భారత్' లక్ష్యంతో 2047 నాటికి దేశం సూపర్ పవర్‌గా అవతరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సైనికపరంగా 'ఆపరేషన్ సింధూర్' ద్వారా భారత్ సత్తాను ప్రపంచానికి చాటారని గుర్తుచేశారు.

## హైటెక్ సిటీతో హైదరాబాద్.. గూగుల్‌తో విశాఖ అభివృద్ధి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చి హైటెక్ సిటీగా రూపకల్పన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం వైజాగ్‌కు గూగుల్ సంస్థను తీసుకొచ్చి మరోసారి తన ముందుచూపు, దార్శనికతను చాటుకున్నారన్నారు. ప్రతిష్టాత్మక సంస్థ గూగుల్ విశాఖలో ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. గిగావాట్ సామర్థ్యంతో గూగుల్ సంస్థ విశాఖలో ఏఐ హబ్‌ను ఏర్పాటు చేయడం ద్వారా రానున్న ఐదేళ్లలో 1.33 లక్షల కోట్ల పెట్టుబడులను పెట్టనుందన్నారు. తద్వారా అమెరికా తరువాత ప్రపంచంలోనే ఆ సంస్థ నిర్మించే అతిపెద్ద ఏఐ హబ్‌గా విశాఖపట్నం యూనిట్ నిలుస్తుందన్నారు.

మొదటి పేజీ తరువాయి

## ప్రభుత్వ కొనసాగింపుతో ఏపీ నెంబర్ వన్ కావడం గ్యారంటీ: మంత్రి నారా లోకేశ్

ఇక్కడి ప్రజలంటే ఆయనకు ప్రేమ

ఆంధ్రప్రదేశ్ అన్నా, ఇక్కడి ప్రజలు అన్నా ప్రధాని మోదీజీకి అపారమైన ప్రేమ. 16 నెలల్లో నాలుగుసార్లు రాష్ట్రానికి వచ్చారు, మనం అడిగిన అన్ని కోరికలు తీరుస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో నంబర్ వన్ కావాలంటే ప్రభుత్వ కొనసాగింపు చాలా అవసరం. గుజరాత్ లో ప్రభుత్వ కొనసాగింపు వల్లే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందింది. స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వ కొనసాగింపు అనేది ముఖ్యం. ప్రధాని నరేంద్ర మోదీ వరుసగా మూడుసార్లు ప్రధాని కావడం వల్లే ప్రపంచంలో 10 నుంచి 4వ అతి పెద్ద ఎకానమీగా అభివృద్ధి చెందింది. సంక్షేమం - అభివృద్ధి ప్రజా ప్రభుత్వానికి జోడెద్దుల బండి లాంటివి, కూటమి ప్రభుత్వాన్ని కొనసాగిస్తే ఏపీ అన్ని రంగాల్లో నంబర్ వన్ కావడం గ్యారంటీ. పవర్ ఫుల్ పీపుల్ మేక్స్ పవర్ ప్లేసెస్. పౌరుషాల గడ్డ ఉమ్మడి కర్నూలు జిల్లా. బ్రిటీష్ వాళ్ళను గడగడ లాడించిన ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి గారు, ముత్తుకూరు గౌడప్ప గారు జన్మించిన గొప్ప నేల ఉమ్మడి కర్నూలు జిల్లా. కర్నూలు జిల్లా ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు.

## మిథున్ రెడ్డి యూఎస్ టూర్ అనుమతిపై తీర్పు రిజర్వ్ చేసిన కోర్టు

అక్టోబర్ 26వ తేదీన అమెరికా వెళ్ళే పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో మిథున్ రెడ్డి పేరు ఉన్న విషయం విదితమే. అయితే అక్టోబర్ 20వ తేదీన న్యూయార్క్ వెళ్లేందుకు తనను అనుమతించాలని కోరుతూ ఏసీబీ కోర్టులో మిథున్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. మద్యం కేసులో అరెస్టయిన సందర్భంగా ఆయన పాస్ పోస్టును సిట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో తనకు పాస్ పోర్ట్‌ను తిరిగి ఇప్పించాలని కోరుతూ.. ఇటీవల ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మిథున్ రెడ్డికి పాస్‌పోర్ట్ అందజేయాలంటూ సిట్ అధికారులను కోర్టు ఆదేశించింది. అలాగే తనపై ఉన్న లుక్ ఔట్ సర్క్యులర్ రద్దు చేయాలని కోరుతూ కోర్టులో మిథున్ రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. ఐక్యరాజ్య సమితికి వెళ్లే భారత పార్లమెంట్ సభ్యుల బృందంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి చోటు దక్కింది. బీజేపీ ఎంపీ పురందేశ్వరి నాయకత్వంలో ఈ ప్రతినిధి బృందం అక్టోబర్ 27 నుంచి జరగనున్న ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 80వ సెషన్‌కు హాజరుకానుంది. ఈ నేపథ్యంలో తనకు పాస్ట్ పోర్టు అందజేయాలంటూ ఎంపీ మిథున్ రెడ్డి.. ఏసీబీ కోర్టును ఆశ్రయించారు. ఈ సమావేశాలు సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. కానీ ఈ పార్లమెంటరీ బృందం అక్టోబర్27 నుంచి ప్రారంభమయ్యే ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొంటుంది. అందుకోసం ముందుగానే ఈ బృందం అమెరికా వెళ్తోంది.

## జాబ్ మార్కెట్‌కు అనుగుణంగా నైపుణ్యాలు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**- కెరీర్ పరంగా ప్రపంచవ్యాప్త అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు**

**- నైపుణ్యాభివృద్ధి సంస్థ సేవలను సద్వినియోగం చేసుకోవాలి**




ఎన్‌టీఆర్ జిల్లా, అక్టోబర్ 16, (సందేశం టైమ్స్): ప్రస్తుతం జాబ్ మార్కెట్‌కు అనుగుణంగా యువత నైపుణ్యాలు సము పార్జించాలని.. అప్పుడే కెరీర్ పరంగా ప్రపంచ వ్యాప్త అవకాశాలను అందిపుచ్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. గురువారం జిల్లా నైపుణ్యాభివృద్ధి కార్యాలయం ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌ను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ఎస్‌డీసీ) ద్వారా అందిస్తున్న సేవలకు సంబంధించిన వివరాలను, సంస్థ కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఏపీ ఎస్ఎస్‌డీసీ ద్వారా ఎప్పటికప్పుడు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలతో పాటు జాబ్ మేళాలను కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రష్యా, జర్మన్, ఖతార్ తదితర దేశాల్లో కూడా వివిధ ఉద్యోగావకాశాలు పొందేందుకు ఆయా భాషల్లో శిక్షణతో పాటు ఉద్యోగాలు పొందేందుకు చేయూత నందిస్తోందన్నారు. ఇలాంటి అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. కలెక్టర్ లక్ష్మీశ వెంట జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వెంట సీపాన శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు తదితరులు ఉన్నారు. (డీఐపీఆర్‌వో, ఐ అండ్ పీఆర్, ఎన్‌టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

## భూగర్భ డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతాం ఎమ్మెల్యే గద్దె

**బీఆర్ఎస్ ద్వారా వచ్చిన నగదు అంతా డ్రైనేజీ సమస్య పరిష్కారానికే ఖర్చు**

**అదనంగా మరో రూ.వెయ్యి కోట్లు మంజూరు చేసిన సీఎం**



విజయవాడ, అక్టోబర్ 16(సందేశం టైమ్స్):గురువారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 12వ డివిజన్‌లోని అశోక్‌నగర్, వివేకానంద రోడ్డు ఏరియాలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పర్యటించారు. స్థానికంగా ఉన్న డ్రైనేజీ సమస్యలను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం జీఎస్టీ సంస్కరణల వల్ల కలిగే ప్రయోజనాల గురించి అక్కడి వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ విజయవాడలోని భూగర్భ డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడానికి తమ ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నగరంలోని చాలా సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కారం చూపిందని, అయితే భూగర్భ డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడంలో కొంత ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెప్పారు. సరైన యంత్రాల లేకపోవడం, తగినంత మంది సిబ్బంది లేకపోవడం, స్కిల్స్ వర్కర్స్ లేకపోవడం, డ్రైనేజీలను సరిగా శుభ్రం చేయకపోవడం ఇలా కారణాలు ఏమైనా ఈ సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించడంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయన్నారు. ఈ సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి కూడా తీసుకువెళ్ళామని చెప్పారు. కార్పోరేషన్ పరిధిలో నిర్వహించే బీఆర్ఎస్, ఎల్ఆర్ఎస్ స్కీమ్‌ల్లో వచ్చే నగదు మొత్తాన్ని భూగర్భ డ్రైనేజీ సమస్యను పరిష్కరించడానికి వినియోగించాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పారని వెల్లడించారు. ఆ నిధులు కాకుండా అదనంగా మరో వెయ్యి కోట్ల రూపాయలను కార్పోరేషన్ ఖజానాకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని, ఆ నిధులను భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కరించడానికి వినియోగించాల్సిందిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశించారిని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ ముమ్మనేని ప్రసాద్, పార్టీ డివిజన్ నాయకులు ఎస్‌కె.కరీం, రవి, కోడే సాంబశివరావు, రంగారావు, సబ్బిని సాంబశివరావు, బాలు, చలసాని రమణ, శ్రీనివాసరావు, షేక్ లియాఖత్, బాజీ తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ముమ్మనేని ప్రసాద్, షేక్ కరీం, కామినేని రవి, ఎమ్.డి. ఇబ్రహీం, కోడే సాంబశివరావు, వీరమచినేని రంగారావు, సబ్బినేని సాంబశివరావు, బాలు, చలసాని రమణ, శ్రీనివాసరావు, షేక్ లియాఖత్, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణకు జిల్లా పరిపాలన సిద్ధం

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




సూర్యాపేట, అక్టోబర్ 16:ఈ ఖరీఫ్ సీజన్ ధాన్యం సేకరణకు జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాలు పూర్తిగా సిద్ధంగా ఉండాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు.గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఏపీఎంలు, సీఈఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్, ధాన్యం సేకరణకు అవసరమైన ఏర్పాట్లను సమీక్షించారు.కలెక్టర్ మాట్లాడుతూ, “రెండు మూడు రోజుల్లో అన్ని మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి. రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించి, అవసరమైన పరికరాలు, గన్ని బ్యాగులు సిద్ధం చేయాలి. ఎత్తైన ప్రదేశాల్లోనే కేంద్రాలను ఏర్పాటు చేయాలి,” అని అధికారులను ఆదేశించారు.అలాగే, కొనుగోలు కేంద్రాల్లో సిబ్బంది ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు విధుల్లో ఉండాలని తెలిపారు. ధాన్యం గన్ని బ్యాగుల్లోనే నింపాలని, బయటకు బ్యాగులు ఇవ్వరాదని చెప్పారు. వరి కోత యంత్రాలను 80X20 ఆర్పిఎం స్పీడ్‌లోనే నడపాలని, పూర్తిగా మెచ్యూర్ అయిన వడ్లను మాత్రమే కోయాలని సూచించారు.సన్న వడ్లకు ఎరుపు రంగు త్రాడు, లావు వడ్లకు ఆకుపచ్చ రంగు త్రాడు వాడాలని, వడ్లు కొలవగానే వెంటనే మిల్లులకు తరలించాలని ఆదేశించారు. మండల స్థాయిలో తహసీల్దార్, ఎంపీడీవో, ఎంఏఓ, ఎస్‌హెచ్‌ఓలతో కమిటీలు ఏర్పాటయ్యాయని తెలిపారు.జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని, రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వవచ్చని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ నాలుగో వారంలో ధాన్యం మార్కెట్లోకి వచ్చే అవకాశం ఉందని ఆయన తెలిపారు.ధాన్యం సేకరణకు అవసరమైన టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు, గన్ని బ్యాగులు తదితర సామాగ్రిని సిద్ధం చేసుకోవాలని సూచించారు. అంతర్రాష్ట్ర సరిహద్దు మండలాల్లో పక్క రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.“గత ఏడాది గుర్తించిన లోపాలు ఈసారి లేకుండా చర్యలు తీసుకున్నాం. రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సమగ్ర ఏర్పాట్లు చేశాం,” అని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, జిల్లా పౌర సరఫరాల అధికారి మోహన్ బాబు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాము, డీఆర్డీవో వి.వి. అప్పారావు, డీసీవో పద్మ, మార్కెటింగ్ అధికారి నాగేశ్వర్ శర్మ, సివిల్ సప్లై అధికారులు శ్రీనివాస్ రెడ్డి, బెనర్జీ తదితరులుపాల్గొన్నారు.

# కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నుంచి

## 'కపాస్ కిసాన్' యాప్ ప్రారంభం

(సందేశం టైమ్స్)సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 16అక్టోబర్ సంగారెడ్డి జిల్లా వట్పల్లి మండల్ మర్వేల్లి గ్రామ రైతు వేదిక నందు మహేష్ ఏఇ ఓ ఆధ్వర్యంలోపత్తి సాగు చేస్తున్న రైతులకు ముఖ్యమైన సమాచారం. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (CCI) సంస్థ 'కపాస్ కిసాన్' పేరుతో ఒక కొత్త మొబైల్ యాప్‌ను ప్రారంభించింది. రైతులు తమ పత్తిని CCI కొనుగోలు కేంద్రాలలో అమ్మాలనుకుంటే, ముందుగా ఈ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకోవడం తప్పనిసరి అని అధికారులు తెలిపారు.ఈ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలంటే, రైతులు తప్పనిసరిగా రైతు భరోసా పోర్టల్‌లో నమోదు అయి ఉన్న మొబైల్ నంబర్ ను ఉపయోగించాలి. పాత మొబైల్ నంబర్లు మారిన రైతులు, కొత్త నంబర్ ద్వారా యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకునే వీలుండదు.అటువంటి రైతులు తమ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌ను మార్చించుకోవడానికి, తమ ప్రాంతంలో ఉన్న రైతు వేదిక ను సంప్రదించాలని అధికారులు సూచించారు.ముఖ్య సూచనలు:స్లాట్ బుకింగ్ లేకుండా CCI కేంద్రాల్లో పత్తి విక్రయం జరగదుతప్పనిసరిగా రైతు భరోసా పోర్టల్‌లో ఉన్న మొబైల్ నంబర్ ఉపయోగించాలిమొబైల్ నంబర్ మారిన రైతులు రైతు వేదికను సంప్రదించాలి ఇది రైతు ప్రయోజనాల కోసం తీసుకున్న సరికొత్త నిర్ణయం. పై సూచనలు పాటించి, ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులు రైతులకు విజ్ఞప్తిచేస్తున్నారు.



# సూపర్ 8 ప్రీమియర్ లీగ్ జోగిపేటలో

## ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం ఘనంగా

### ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి





(సందేశం టైమ్స్)సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 16అక్టోబర్ జోగిపేటలో నిర్వహించిన సూపర్ 8 ప్రీమియర్ లీగ్ పోటీలకు సంబంధించిన ప్రైజ్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ మఠం బిక్షపతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ క్రికెట్ టోర్నమెంట్‌ను టీఆర్ఎస్ యువ నాయకుడు జిన్నా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా, తొలి బహుమతిగా ?10,000లు కేకే టీమ్‌కి, రెండవ బహుమతిగా ?5,000లు విజేతలకు జిన్నా విజయ్ కుమార్ చేతుల మీదుగా అందజేయబడింది. ఈ సందర్భంగా ఆయన జన్మదినం కూడా ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా రాష్ట్ర ముదిరాజ్ సంఘం నాయకుడు నారాయణ మాట్లాడుతూ, పోటీలు నిర్వహించటం వలన యువతలో స్ఫూర్తి పెరుగుతుందని, విజయం కంటే పాల్గొనడం ముఖ్యం అన్న భావన అందరిలో ఉండాలని పిలుపునిచ్చారు.మాజీ ఎంపీపీ రామగౌడ్ మాట్లాడుతూ యువత ముందుకు రావాలని ఆకాంక్షించారు. యువ నాయకుడు ఉదయ్ కుమార్ ఢిల్లీలో ఉండి కూడా ప్రత్యేకంగా ఈ కార్యక్రమానికి విచ్చేయడం గమనార్హం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “వినోద్ కాంబ్లీ సచిన్ టెండూల్కర్ కంటే గొప్ప ఆటగాడు,” అని వ్యాఖ్యానించారు.కార్యక్రమంలో మీడియా మిత్రులకు సన్మానం చేయబడింది. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. రత్నం, ఏఎంసీ మాజీ చైర్మన్ మల్లికార్జున్ తదితరులు ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

# మునగాల తహసిల్దార్ కార్యాలయంపై

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ





సూర్యాపేట, అక్టోబర్ 15 (సందేశం టైమ్స్):సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మునగాల తహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయానికి హాజరైన సిబ్బంది సంఖ్య చాలా తక్కువగా ఉండటంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.తనిఖీ సమయంలో సగానికి సగం సిబ్బంది విధులకు గైర్హాజరు గా ఉన్నట్లు గుర్తించిన కలెక్టర్, విధుల పట్ల నిర్లక్ష్యం చూపిన సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.అలాగే తహసిల్దార్ నుంచి దీనిపై వివరణ కోరినట్లు జిల్లా అధికారులు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు సేవ చేయడంలో శ్రద్ధ చూపాలని, అనవసర గైర్హాజరు లేదా ఆలస్యానికి తావు ఇవ్వబోమని కలెక్టర్ హెచ్చరించారు.

# పుల్కల్ మండల కేంద్రంలో భూ లక్ష్మమ్మ లింగాఅభిషేక,

## గురు కార్యక్రమాన్ని హాజరైన పిఠాధిపతులు



(సందేశం టైమ్స్)పుల్కల్ మండలం ప్రతినిధి అక్టోబర్ 16 సంగారెడ్డి జిల్లా మండల కేంద్రంలో గల చేసే ఆదిలక్ష్మి ఆశ్రమం వద్ద భూ లక్ష్మమ్మ ఏర్పాటుచేసిన శివలింగాభిషేకం మరియు గురు పాదా పూజ కార్యక్రమానికి వివిధ ఆశ్రమాల పీఠాధిపతులు వచ్చేశారు శ్రీశ్రీశ్రీ డాక్టర్ సిద్దేశ్వర మహారాజ్ బర్దిపూర్ గారు ముఖ్యఅతిథి గా వచ్చారు.దేవగిరి సంగ్రామ్ మహారాజ్ ముంగి గారు ప్రత్యేక ఆహ్వానితులుగా వచ్చేసి అందరూ మహర్షిలకు సన్మానాలు నిర్వహించారు. మండల ప్రజలు గ్రామ ప్రజలు సుఖ సంతోషాలకు ఉండాలని ప్రజల ఆకాంక్ష నెరవేర్చాలని ఆ భగవంతున్ని కోరుతున్నానని సిద్దేశ్వర మహారాజ్‌తెలిపారు.

# గుండె ఆగినవారికి సి పి ఆర్ ప్రాణ రక్షణ పద్ధతి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



(సందేశం టైమ్స్)సూర్యాపేట, 16 అక్టోబర్ 2025 సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు ?? గుండె పని చేయకుండా ఆగిపోయిన వ్యక్తులకు వైద్య సహాయం అందే వరకు ప్రాణాలు నిలబెట్టేందుకు సి పి ఆర్ (కార్డియోపల్మనరీ రీససిటేషన్) అత్యవసరమని.జిల్లా కలెక్టరేట్ సముదాయంలోని సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన సి పి ఆర్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గుండె ఆగిపోయి శ్వాస తీసుకోలేని స్థితిలో ఉన్నవారికి మాత్రమే సి పి ఆర్ ఉపయోగించాలని, గుండె పోటు వచ్చినవారికి ఈ విధానం అన్వయించరాదని సూచించారు.ఇటీవలి కాలంలో గుండె సంబంధిత సమస్యలతో ఆకస్మిక మరణాలు పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు సి పి ఆర్ పై కనీస అవగాహన కలిగి ఉండడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని కలెక్టర్ తెలిపారు. సి పి ఆర్ చేయేటప్పుడు వ్యక్తి శరీర స్థితిని బట్టి ఛాతీపై ఒత్తిడి చేయాలనీ, అతిగా ఒత్తిడి చేయరాదని సూచించారు.తదనంతరం వైద్యులు డాక్టర్ సృజన, డాక్టర్ శరణ్య సి పి ఆర్ విధానం పై ప్రాక్టికల్ డెమో నిర్వహించి సిబ్బందికి వివరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే. సీతారామారావు, డి.ఎం.హెచ్.ఓ. చంద్రశేఖర్, డి.సి.హెచ్.ఎస్. వెంకటేశ్వర్లు, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, వైద్య మరియు కలెక్టరేట్ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.



# నారాయణఖేడ్ ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి చేతుల మీదుగా నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ప్రారంభం





(సందేశం టైమ్స్) సంగారెడ్డి జిల్లా ప్రతినిధిఅక్టోబర్ 16 నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు ఈ రోజు ప్రారంభించారు. SDF నిధుల ద్వారా రూ.60 లక్షల వ్యయంతో ఈ ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరు చేయబడినట్టు తెలిపారు. ఈ సందర్భంగా శంకరంపేట మండల కేంద్రంలో 100 KVA ట్రాన్స్‌ఫార్మర్, మూసాపేట గ్రామంలో 100 KVA మరియు 25 KVA చొప్పున రెండు ట్రాన్స్‌ఫార్మర్లు, మాద్వుట్ పల్లి గ్రామంలో రెండు 25 KVA ట్రాన్స్‌ఫార్మర్లు, M.లక్ష్మాపూర్, కోళ్లపల్లి, దానం పల్లి, టెంకాటి గ్రామాల్లో ఒక్కొక్క 25 KVA ట్రాన్స్‌ఫార్మర్‌లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "గత ప్రభుత్వం హయాంలో చిన్నచిన్న విద్యుత్ సమస్యలను పట్టించుకోకపోవడంతో, ఇప్పుడు పెద్ద సమస్యలుగా మారాయి. కొన్ని ప్రాంతాల్లో పూర్తిగా విద్యుత్ లైన్లను మార్పు చేయాల్సిన పరిస్థితి వచ్చింది," అని తెలిపారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడమే కాకుండా, నిరంతర విద్యుత్ సరఫరా జరుగాలంటే అధికారుల బాధ్యత ఎంతో ఉందని గుర్తుచేశారు. "ఏ గ్రామంలోనైనా సమస్య ఉంటే, అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలి," అని సూచించారు. అయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే కీ ధన్యవాదాలు తెలియజేశారు. "ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు వెంటనే స్పందించి, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయించారు," అని గ్రామ పెద్దలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా" సంజీవరెడ్డితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు భారీగాపాల్గొన్నారు.

# శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో విశేష పూజా కార్యక్రమాలు



(సందేశం టైమ్స్) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 16అక్టోబర్ సంగారెడ్డి జిల్లా మనూర్ మండల్ బోరంచ గ్రామం మంజీరా నది ఒడ్డున వెలసిన శ్రీ నల్లపోచమ్మ అమ్మవారు ప్రసిద్ధ చెందిన శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో ఈ రోజు భక్తుల సమక్షంలో విభిన్నమైన పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి ఆధ్వర్యంలో దేవీకి విశిష్ట అభిషేకం, అలంకరణ, మరియు మహా మంగళహారతి నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి దివ్యదర్శనాన్ని పొందారు. ఆలయ ప్రాంగణమంతా శుభ్రతతో కూడి, పూలతో అలంకరించబడింది. ''ఓం శ్రీ మాత్రే నమః'' మంత్రోచ్చారణలతో సద్భక్తి వాతావరణం నెలకొంది. ఈ పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదంపంపిణీచేశారు.

# నారాయణఖేడ్ డిపో మేనేజర్ మల్లేశయ్య కీ ఘన వీడ్కోలు



(సందేశం టైమ్స్) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 16 అక్టోబర్: నారాయణఖేడ్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా మూడు సంవత్సరాలపాటు సేవలందించిన మల్లేశయ్య వరంగల్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నారాయణఖేడ్ డిపో ఉద్యోగుల ఆధ్వర్యంలో ఆయనకు హృదయపూర్వకంగా ఘన వీడ్కోలు సభను నిర్వహించనున్నారు. డిపో మేనేజర్‌గా ఉన్న కాలంలో మల్లేశయ్య అనేక కీలక నిర్ణయాలు తీసుకుని, నారాయణఖేడ్ డిపో అభివృద్ధిలో ముఖ్యపాత్ర వహించారు. ప్రత్యేకంగా అన్ని ప్రధాన, ఉప గ్రామాలకూ బస్సు సౌకర్యం కల్పిస్తూ ప్రజల అవసరాలను తీర్చారు. ప్రజల అభ్యర్థన మేరకు కొత్త బస్సు రూట్లను ప్రవేశపెట్టి రవాణా వ్యవస్థను మెరుగుపరిచారు. వీడ్కోలు సభను అక్టోబర్ 17వ తేదీ (శుక్రవారం) మధ్యాహ్నం 2 గంటలకు డిపో మేనేజర్ కార్యాలయం సమీపంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి డిపోలోని అన్ని విభాగాల ఉద్యోగులు హాజరయ్యి, మల్లేశయ్య సేవలను స్మరించుకుంటూ వీడ్కోలు పలకనున్నారు. పలువురు ఉద్యోగులు ఆయన బదిలీ వార్త విన్న వెంటనే భావోద్వేగానికి లోనయ్యారు. నారాయణఖేడ్ డిపో టీం తరఫున, అన్ని శాఖల ఉద్యోగులు సభకు తప్పకుండా హాజరై, మల్లేశయ్య కు కృతజ్ఞతలు తెలిపేలాకోరుతున్నారు.

# రాష్ట్రస్థాయి యోగా పోటీలకు చెప్యాల వందన ఎంపిక



(సందేశం టైమ్స్)సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి అక్టోబర్ 16 రాష్ట్రస్థాయి అండర్ 14 యోగ పోటీలకు మండల పరిధి సదాశివ పల్లి గ్రామానికి చెందిన చెప్యాల వందన ఎంపికైంది ఈనెల 26వ తేదీన సంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి లో జరిగే రాష్ట్రస్థాయి యోగా పోటీలలో ఆమె పాల్గొన నుందివందన ప్రస్తుతం నర్సాపూర్ లో శ్రీ వాత్సల్ గురుకుల్ పాఠశాలలో ఏడవ తరగతి అభ్యసిస్తుంది కాగా ఇటీవల ఇంటర్ స్కూల్ యోగాసన స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ 2025 , స్వామి వివేకానంద స్కూల్ ఆఫ్ యోగ రంగారెడ్డి జిల్లా యోగా అసోసియేషన్ సంయుక్తంగా హైదరాబాద్ లో నిర్వహించినఛాంపియన్ షిప్ 2025 ఎస్ జి ఎఫ్ ( స్టేట్ లెవెల్ స్పోర్ట్స్ జోన్ ) అండర్ 14 విభాగంలో వందన పాల్గొని రజిత ( సిల్వర్ ) పథకం సాధించింది దీంతో వందన ను రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైంది. పాఠశాల చైర్మన్ కే సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ బాలజ్యోతి వందనను అభినందించారు. వందన భవిష్యత్తులో మరిన్ని గొప్ప విజయాలు సాధించాలని శ్రీవాత్సల్ గురుకుల్ ఉపాధ్యాయ బృందం ఆకాంక్షించింది. దీంతో చిన్నారి వందనను గ్రామస్తులు తదితరులుఅభినందించారు.

# వికలాంగ పింఛనుకు ఈయన అర్హుడు కారా?



రెండు కాళ్లూ లేవు. నడవలేరు. ఆరేళ్లుగా మంచానికే పరిమితమయ్యారు. అయినా, ఆయనకు వికలాంగ పింఛను రాలేదు. ఈ విషయంలో వైసీపీ ఐదేళ్ల వైసీపీ పాలనలో 'రాజకీయం' చోటుచేసుకుంది. ఇప్పుడేమో అధికారులు వృద్ధాప్య పింఛనుతో సరిపెట్టారు. ఈయన పేరు నాగరాజు. ఉండేది ఏర్పేడు మండలం రావిళ్లవారికండ్రిగ అరుంధతివాడ. ఆరేళ్ల క్రితం ఇన్ఫెక్షన్ సోకడంతో శస్త్రచికిత్స ద్వారా రెండు కాళ్లను తొలగించారు. అప్పట్నుంచి నెలకు రూ.10వేలు మందులకు ఖర్చవుతోంది. రెండు కాళ్లులేక ఏ పనీ చేయలేదక కుటుంబ సభ్యులపై ఆధారపడ్డారు. అప్పటి నుంచి వికలాంగ పింఛను కోసం కుటుంబ సభ్యుల సహకారంతో అధికారుల చుట్టూ తిరిగారు. టీడీపీ సానుభూతిపరుడని గత వైసీపీ పాలనలో ఆయనకు పింఛను రాకుండా అడ్డుకున్నారని సమాచారం. కూటమి అధికారంలోకి వచ్చాక మళ్లీ దరఖాస్తు చేశారు. మే నెలలో ఆయనకు వెంకటగిరిలోని సదరం క్యాంపులో వైద్య పరీక్షలు నిర్వహించగా.. రెండు కాళ్లు లేవని 99 శాతం వికలత్వం ఉన్నట్లు అధికారులు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. అయినా ఆయనకు వికలాంగ పింఛను రాలేదు. కానీ, రెండు నెలల కిందట వృద్ధాప్య పింఛను మంజూరైంది. దీనిపై ఆవేదనతో ఆయన తొలి నెల పింఛను తీసుకోలేదు. కానీ, మందుల ఖర్చు భరించలేని పరిస్థితుల్లో రెండో నెల పింఛను తీసుకున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి వికలాంగ పింఛను అందిస్తే.. మందులకు ఊరటగా ఉంటుందని ఆయన అన్నారు.

# రెవెన్యూ ఉద్యోగి సస్పెన్షన్

## చంద్రశేఖర్ వెంకటేష్

## కల్తీ మద్యం అని సోషల్ మీడియాలో తప్పుడు పోస్టు

## ఎమ్మెల్సీ సిపాయి పీఏగా పనిచేస్తున్న వెంకటేష్

తిరుపతి(కలెక్టరేట్), అక్టోబరు 16 (సందేశం టైమ్స్) తిరుపతిలో నకిలీ మద్యం అంటూ సోషల్ మీడియాలో తప్పుడు పోస్టు పెట్టించిన ఘటనలో వైసీపీ ఎమ్మెల్సీ పీఏ, రెవెన్యూ ఉద్యోగి చంద్రశేఖర్ వెంకటేష్ సస్పెండయ్యారు. ఇతడిపై కేసు నమోదవడంతో ల కలెక్టర్ వెంకటేశ్వర్ ఆయన్ను సస్పెండ్ చేశారు. నారాయణవనం తహసీల్దారు కార్యాలయంలో చంద్రశేఖర్ వెంకటేష్ జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ బదిలీపై కలెక్టరేట్‌కు వచ్చారు. ఆ తర్వాత డిప్యుటేషన్‌పై వైసీపీ ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం దగ్గర పీఏ (వ్యక్తిగత సహాయకుడు)గా చేరారు. ఈ నెల 7న కొంతమంది వైసీపీ సోషల్ మీడియా సభ్యులతో కలిసి 'తిరుపతిలో కల్తీ మద్యం కలకలం.. ప్రజల భద్రత ఎక్కడ', 'ఎన్ బ్రాండ్ మద్యం తాగి అపస్మారకస్థితిలో వ్యక్తి' అంటూ సోషల్ మీడియాలో పోస్టు చేయించారు. ఎక్సైజ్ పోలీసుల ఫిర్యాదుతో ఈస్ట్ సీఐ శ్రీనివాసులు కేసు నమోదుచేశారు. తప్పుడు పోస్టులతో అసత్య ప్రచారాలుచేసిన చంద్రశేఖర్ వెంకటేషతో పాటు నవీన్‌పై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. 41ఏ నోటీసు ఇచ్చి పంపారు. ప్రభుత్వ ఉద్యోగి అయిన చంద్రశేఖర్ వెంకటేష్ ఉద్దేశ్వపూర్వకంగా తప్పుడు



ప్రచారంచేయడంతో చర్యలు తీసుకోవాలని అర్బన్ ఎస్పీ సుబ్బరాయుడు కలెక్టర్‌కు నివేదిక పంపారు. దీంతో ఆయన్న సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు.

# శరీర నిర్మాణం ఇలా..



కర్నూలు హాస్పిటల్, అక్టోబరు 16 (సందేశం టైమ్స్) మనిషి శరీర నిర్మాణం(అనాటమీ) దినోతవ్సం సందర్భంగా బుధవారం వైద్య విద్యార్థులు బాడీ పెయింటింగ్‌తో ఆకట్టుకున్నారు. కేఎంసీ ప్రిన్సిపాల్ డా.కే.చిట్టినరసమ్మ మాట్లాడుతూ శరీర నిర్మాణ శాస్త్రంలో పట్టు సాదిస్తే వైద్యులుగా రాణిస్తారని అన్నారు. ప్రపంచ అనాటమి దినోత్సవం సందర్భంగా న్యూ లెక్చరర్ గ్యాలరీలో కార్యక్రమం ఏర్పాటు చేసిన చేశారు. వైద్యులు ముందుగా శరీర నిర్మాణాన్ని తెలుసుకుంటేనే వైద్యరంగంలో ముందుకు వెళ్లవచ్చున్నారు. అనంతరం వైద్య విద్యార్థులు శరీర అంతర్గత నిర్మాణాలను బాడీ పెయింటింగ్స్‌లో చూపిన ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.సాయిసుదీర్, అసోసియేట్ ప్రొఫెసర్ డా.మనోజ్ కుమార్ పీజీలు పాల్గొన్నారు.

# గుంటూరు మిర్చి యార్డును సందర్శించిన కలెక్టర్ అన్సారియా



గుంటూరు, అక్టోబర్ 16(సందేశం టైమ్స్) : గుంటూరు మిర్చి యార్డులో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశు తోష్ శ్రీవాస్తవతో కలసి గురువారం పర్యటించారు. మిర్చి యార్డులో కార్యకలాపాలు పరిశీలించారు. రైతు నుండి ఎగుమతిదారు వరకు జరిగే ప్రక్రియను స్వయంగా తనిఖీ చేశారు. రైతుల శ్రేయస్సుకు సహకరించి కార్యకలాపాలు నిర్వహించాలని సూచించారు. బిడ్డింగ్ రూమ్‌ను పరిశీలించారు. మిర్చి యార్డులో కార్యకలాపాలను మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, యార్డు ఇన్ ఛార్జ్ సుబ్రహ్మణ్యం, వ్యాపారులు వివరించారు. మిర్చి యార్డులో రైతులు స్వయంగా విక్రయించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని అన్నారు. 415 మంది ట్రేడర్లు ఉన్నారని తెలిపారు. మార్కెట్ ధరకు అనుగుణంగా ఎగుమతి ధరలు ఉంటాయని వివరించారు. పంట కాలంలో రెండు లక్షల బస్తాల వరకు సరుకు వస్తుందని, మిగిలిన కాలంలో ఏభై వేల బస్తాల వరకు వస్తాయని చెప్పారు. చైనా, థాయిలాండ్, కొలంబో, ఇండోనేసియా, మలేసియా తదితర దేశాలకు ఎక్కువగా ఎగుమతులు జరుగుతాయన్నారు. తేజ రకం ఎగుమతుల్లో ప్రధానమైనది పేర్కొన్నారు. 334, 341 రకం స్థానిక వినియోగానికి ఉపయోగిస్తారని తెలిపారు. గత ఏడాది దిగుబడులు ఎక్కువగా ఉండటం, నాణ్యత కొంత మేర తక్కువగా ఉండటం వలన ధరలు తక్కువగా ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో యార్డు ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఏ. చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

# దోమల దండయాత్ర



రాజమహేంద్రవరం,అక్టోబర్ 16(సందేశం టైమ్స్) : రాత్రే కాదు.. పగటిపూటా దోమలు విజృంభిస్తున్నాయి. ఇంటో ఉన్నా..రోడ్డు మీద నిల్చున్నా..ఆహ్లాదం కోసం పార్కుకు వెళ్లినా.. దోమలు చుట్టుముట్టుతున్నాయి. దోమల భారిన పడిన ప్రజలు ఆసుపత్రుల పాలు అవుతున్నారు. ప్రాణాంతక మలేరియా, డెంగీ, చికున్ గున్యా వంటి వ్యాధులను వ్యాపింపజేసే దోమలకు నిలయంగా జిల్లా నిలుస్తోంది. ఇప్పటికే దోమకాటుతో జిల్లావ్యాప్తంగా జ్వర పీడితుల సంఖ్య పెరుగుతోంది. పట్టణాలల్లోనూ కేసులు ఘననీయంగా పెరుగుతున్నాయి. ఈ ఏడాది తొలిసారిగా నీరు నిల్వ ఉన్న చోట్ల డ్రోన్లతో దోమల మందును పిచికారీ చేయాలని నిర్ణయించారు. కేవలం తొలి దశలో చేపట్టి ఆ తర్వాత నిర్లక్ష్యం చేశారు. మరోవైపు దోమలు నివారించడంలో, వాటి వల్ల వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడంలో యంత్రాంగం విఫలమవుతోంది. లక్షలాది రూపాయలు వృధారాజమహేంద్రవరం నగరంలో ఏటా సుమారు రూ.10 లక్షలు వెచ్చిస్తున్నా ఆ దిశగా ఫలితాలు లేవు. రోజుకు 160 మెట్రిక్ టన్నుల వ్యర్థాలు ఉత్పత్తి అవుతున్నా వాటిని నకాలంలో తరలించే వరిస్థితి లేదు. సచివాలయాల పరిధిలో వారానికి రెండు సార్లు ఫాగింగ్ చేయాల్సి ఉన్నా జరగడం లేదు. నగర పాలక సంస్థలో 25 ఫాగింగ్ యంత్రాలుంటే 10 మరమ్మతులకు గురవ్వగా ఉన్నవి సమర్ధవంతంగా వినియోగించే పరిస్థితి లేదు. అదే విధంగా కొవ్వూరులో ఏటా దోమల నివారణకు రూ.5 లక్షలు వెచ్చిస్తున్నా ఫలితం శూన్యం. కొవ్వూరు సిటీలో 23 మురికివాడలు, 1800 ఖాళీ స్థలాలు ఉన్నాయి. ఒకే ఫాగింగ్ యంత్రం ఉండటంతో దాన్నే మొక్కుబడిగా రోజుకో ప్రాంతానికి తిప్పుతున్నారు. ప్రతి రోజూ 25 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతుందతని అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. కొవ్వూరు మున్సిపాలిటీలో అందుబాటులో ఉన్న రెండు కంపాక్టర్లు మూలకు చేరటంతో ట్రాక్టర్లతో తరలింపు చేపడుతున్నారు. నిడదవోలు సిటి పరిధిలోని వార్డుల్లో ఈ సీజన్‌లో ఫాగింగ్ చేసిన దాఖలాలు లేవు. మూడు ఫాగింగ్ యంత్రాలుంటే రెండు మూలకు చేరగా ఒకటే అందుబాటులో ఉంది. పట్టణంలో పారిశుధ్య పనులకు ఏటా సుమారు రూ.50 లక్షలు, దోమల నివారణకు రూ.3 లక్షలు వెచ్చిస్తున్నట్లు అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్థంగా మారుతోంది. మరోవైపు పారిశుధ్య నిర్వహణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తాం అంటూ తాజాగా స్వచ్ఛ ఆంధ్రాకు శ్రీకారం చుట్టిన విషయం విధితమే. ప్రజల అవగాహన సంగతి ఎలా ఉన్నా దోమల నియంత్రణకు, పారిశుధ్య నిర్వహణపైనా స్పష్టమైన కార్యచరణ పాలనా యంత్రాంగంలో లేదని పై గణాంకాలు చెబుతున్నాయి. ప్రజలపై ఆర్థిక భారందోమల నియంత్రణకు ప్రజలపై ఆర్థిక భారం తప్పడం లేదు. దోమల నుంచి ఉపశమనం పొందేందుకు ప్రతి కుటుంబం రోజుకు రూ.2 ఖర్చు చేస్తోంది. జిల్లా వ్యాప్తంగా 7 లక్షల కుటుం బాలు ఉండగా దోమల నివారణకు ప్రతి నెలా రూ.4.20 కోట్లు ఖర్చు చేస్తున్నాయి. రోజుకు రూ.2 వంతున మస్కిటో కాయిల్స్‌కు రూ.10 లక్షలు, లిక్విడ్ రూపేణా మరో రూ.4 లక్షలు ఖర్చు చేస్తున్నారు. ఏడాదికి సుమారు ఖర్చు రూ. 50.2 కోట్లు పైమాటే. ఈ ఖర్చుకు కార్పొరేషన్, మున్సిపాలిటీలకు, పంచాయతీలకు పన్నులు రూపంలో పరోక్షంగానూ చెల్లిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టి సారించి దోమల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి.

# సంక్షేమ హాస్టళ్లలో సమస్యల తిష్ట



కాకినాడ, అక్టోబర్ 16(సందేశం టైమ్స్) :జిల్లాలో ఉన్న సంక్షేమ వసతి గృహాలు సమస్యల వలయంలో విలవిల్లాడుతున్నాయి. ప్రభుత్వాలు మారుతున్నా సంక్షేమ హాస్టల్లో పరిస్థితుల్లో మాత్రం మార్పులు కనిపించడం లేదు. పలు హాస్టల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. కాకినాడ జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 22 పోస్ట్ మెట్రిక్, 12 ప్రిమెట్రిక్ హాస్టళ్లు ఉన్నాయి. వీటిలో సుమారు 4 వేల మంది పిల్లలు ఏటా చదువుతున్నారు. బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 17 పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో 1058 మంది, 23 ప్రిమెట్రిక్ హాస్టళ్లలో 1048 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. వీరిలో సుమారు 1000 మంది వరకూ పదో తరగతి విద్యార్థులున్నారు.శిథిలావస్థలో భవనాలుకాకినాడ జిల్లాలో పలు సంక్షేమ హాస్టళ్లు శిథిలావస్థకు చేరాయి. ప్రభుత్వం సంక్షేమ గహాలకు శాశ్వత భవనాలు నిర్మించకుండా అద్దె భవనాల్లోనే నిర్వహిస్తోంది. ప్రభుత్వం నెలలు తరబడి అద్దెలు చెల్లించడం లేదు. దీంతో భవనాల యజమానులు వాటికి మరమ్మతులు చేయించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. అప్పటికే శిథిలావస్థకు చేరిన సంక్షేమ హాస్టళ్లు ఎప్పుడు కులిపోతాయో అన్న విధంగా విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ భయంతో గడుపుతున్నారు.కాకినాడ జగన్నాథపురంలోని ఉమెన్స్ డిగ్రీ కళాశాల వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల కళాశాల హాస్టల్లో సుమారు 200 మంది హాస్టల్లో ఉంటే కేవలం నాలుగు గదులు మాత్రమే ఉన్నాయి. వీటిల్లో 200 మందికి సరిపోవడం లేదు. ఇరుకు గదుల్లోనే సహవాసం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో నిద్ర సరిగా పడకపోవడంతో తరచూ విద్యార్థులు అనారోగ్యాలకు గురవుతున్నారు. మరోవైపు దోమల దండయాత్ర ఎక్కువగా ఉంది. కిటికీలకు డోర్లు, మెస్ లేకపోవడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇదే హాస్టల్లో తాగునీటి సౌకర్యం పూర్తిస్థాయిలో లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అరుదైన కవల జననం



కొయ్యలగూడెం,అక్టోబర్ 16(సందేశం టైమ్స్) : మండలంలో అరుదైన కవల జననం చోటు చేసుకుంది. స్థానిక రైతు మట్ట మురళీకృష్ణకు చెందిన సంకర జాతి హెచ్‌ఎఫ్ ఆవు బుధవారం ఉదయం ఒక మగ, ఒక ఆడ దూడలకు జన్మనిచ్చింది. ఈ ఆవుకు తొమ్మిది నెలల క్రితం కొయ్యలగూడెం పశువైద్యశాలలో డాక్టర్ బిఆర్.శ్రీనివాసన్ కృత్రిమ గర్భధారణ నిర్వహించారు. ఒకే ఈతలో మగ, ఆడ దూడలు పుట్టడం ఫ్రీమార్టినిజం అనే అరుదైన బయాలజికల్ పరిణామానికి ఉదాహరణ. ఈ పరిస్థితిలో సాధారణంగా ఆడ దూడ వంధ్యత్వానికి గురవుతుందని వైద్యులు తెలిపారు. చాలా క్లిషమైన ప్రసవాన్ని సమయస్ఫూర్తి, నైపుణ్యంతో విజయవంతంగా పూర్తి చేశారు.

# చికెన్ షాపులపై కీలక నిర్ణయం..



అమరావతి, అక్టోబర్ 16(సందేశం టైమ్స్) : చికెన్ వ్యాపారంలో అక్రమాలకు అడ్డుకట్ట వేయడంతోపాటు నూతన లైసెన్సింగ్ విధానాన్ని తీసుకురావాలని రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ బోర్డ్ నిర్ణయించింది. అందులో భాగంగా ప్రతీ చికెన్ షాపునకు లైసెన్స్ ఇవ్వాలని భావిస్తుంది. ఏ ఫారం (పౌల్ట్రీ) నుంచి కోళ్లు వచ్చాయి.. వాటిని ఎవరికి విక్రయించారనే అంశాలను ట్రాక్ చేసేలా పకడ్బందీ వ్యవస్థ తీసుకురావాలని నిర్ణయించింది.ఇటీవల విజయవాడలో జరిగిన సమావేశంలో ఈ మేరకు తీర్మానం చేసింది. అలాగే వైసీపీ హయాంలో జరిగిన మాంసం మాఫియా అక్రమాలను బయటకు తీసి.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సైతం ఈ సమావేశంలో నిర్ణయించారు. ఈ సంస్థ చైర్మన్ చంద్రదండు ప్రకాశ్ నాయుడు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తీసుకున్న నిర్ణయాలు ఇవి..

చికెన్, మటన్ దుకాణాలను క్రమబద్ధీకరించడం.

మున్సిపాల్టీల్లో మాంసం దుకాణాలపై ఆకస్మిక దాడులు చేపట్టి.. అక్రమాలపై వెంటనే చర్యలు తీసుకోవడం.

గుర్తింపు పొందిన చికెన్ షాపుల నుంచే హోటళ్ల నిర్వాహకులు మాంసం కొనుగోళ్లను ప్రోత్సహించడం.

స్టెరాయిడ్లు వాడిన కోళ్ల విక్రయాలను పూర్తిగా నియంత్రించడం.

చికెన్ దుకాణాల వ్యర్థాలను తీసుకువెళ్లి.. చేపలకు ఆహారంగా వాడుతున్న మాఫియాను అరికట్టడం.

ఈ వ్యర్థాలను సేకరించి ప్రజారోగ్యానికి ఇబ్బంది కలగని రీతిలో నాశనం చేయడం.

అక్రమ కబేళాలపై దాడులు నిర్వహించడం. విదేశాలకు గోవులను అక్రమంగా తరలించకుండా ఉక్కుపాదం మోపడం.

పీ 4 విధానంలో మాంసాభివృద్ధి సంస్థ ద్వారా మున్సిపాల్టీలు, పంచాయతీల్లో ఒక్కో మోడల్ దుకాణం చొప్పున ఏర్పాటుకు చర్యలు చేపట్టడం.

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే పశువుల సంతలను పర్యవేక్షించడం.

ప్రజలకు నాణ్యమైన మాంసాన్ని అందుబాటులో ఉంచి.. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యసాధన దిశగా అడుగులు వేయడం.

## అల్లూరి ఏజెన్సీలో విషాదం..

# వైద్యం అందక గిరిజనుడి మృతి..!



అల్లూరి,అక్టోబర్ 16(సందేశం టైమ్స్) :అల్లూరి ఏజెన్సీలో విషాదం చోటు చేసుకుంది. ముంచంగిపుట్టిలో వైద్యం అందక గిరిజనుడి మృతి చెందాడు. వైద్యుల నిర్లక్ష్యం, అంబులెన్స్ అందుబాటులో లేని కారణంగా మృతి చెందారని బంధువుల ఆందోళన చేస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సచివాలయ ఉద్యోగులకు మద్యం షాపుల జియో కో-ఆర్డినేట్స్ బాధ్యతలు




అమరావతి, అక్టోబర్ 16(సందేశం టైమ్స్) : మద్యం షాపుల భౌగోళిక అక్షాంశం, రేఖాంశ స్థానాలను జియో కో-ఆర్డినేట్స్ చేసే బాధ్యతను గ్రామ, వార్డు సచివాలయ శాఖకు ప్రభుత్వం అప్పజెప్పింది. ఈ నేపథ్యంలో డిజిఒ, డిడిఒ, ఎంపిడిఒ, మున్సిపల్ కమిషనర్లు అందరూ రాష్ట్రంలోని అన్ని మద్యం షాపుల జియో కో-ఆర్డినేషన్ పనిని వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని గ్రామ, వార్డు సచివాలయశాఖ డైరెక్టర్ శివప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

# 108 సేవలను వినియోగించుకోవాలి



**పాలకొండ: అంబులెన్స్‌లో రికార్డులు పరిశీలిస్తున్న మహ్మద్ గౌస్ బాషా:**

పాలకొండ, అక్టోబర్ 16(సందేశం టైమ్స్) : 108 సేవలను వినియోగిం చుకోవాలని రాష్ట్ర 108 ప్రోగ్రాం మేనేజర్ మహ్మద్ గౌస్‌భాషా కోరారు. ఈ మేరకు పాలకొండ ఏరియా ఆసుపత్రిలో ఉన్న 108 నవజాతా శిశు అంబులెన్స్‌లో రికార్డులు, పరికరాలు, మందులను పరిశీలిం చారు. ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ చిరంజీవిని కలిశారు. కార్యక్రమంలో జిల్లా మేనేజర్ ఎస్.మన్మ?థనాయుడు, డివిజన్ అధికారి గిరిబాబు, 108 సిబ్బంది గణపతి, శ్రీనివాస్, రమణ, మురళీ, అనంతరావు పాల్గొన్నారు.ఫసీతానగరం, సీతానగరం పీహెచ్‌సీలోగల 104 వాహనాన్ని 104 జిల్లా మేనేజర్ ఎస్.కృష్ణ పరిశీలించారు. మందులకొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. వాహనాల కండిషన్‌ను ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు.

# ఇకపై ఫోన్‌తో బస్సును ఆపేయొచ్చు!



హైదరాబాద్, అక్టోబరు 16(సందేశం టైమ్స్) : ప్రజా రవాణాను మరింత సౌకర్యంగా మార్చేందుకు టీఎసఆర్టీసీ నిర్వహిస్తున్న 'గమ్యం' యాప్‌లో మహిళా ప్రయాణికుల కోసం సరికొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చింది. యాప్‌లో 'ఫ్లాగ్ ఏ బస్సు' ఆప్షన్‌ను నొక్కడం వల్ల మహిళలు రోడ్డుపై ఆర్టీసీ బస్సు ను నిలిపి అందులో ప్రయాణించవచ్చు. అయితే ఈ సదుపాయం సాయంత్రం 7 నుంచి ఉదయం 5 గంటల మధ్య మాత్రమే అందుబాటులో ఉంటుంది. మహిళలు గమ్యం యాప్‌లో 'ఫ్లాగ్ ఏ బస్సు' ఆప్షన్‌ను నొక్కడంతో సెల్ ఫోన్ స్క్రీన్ మొత్తం ఆకుపచ్చ రంగులోకి మారుతుంది. సెల్‌ఫోన్ చేతిలో పట్టుకుని కదపడం వల్ల.. వారిని మహిళా ప్రయాణికులుగా గుర్తించి డ్రైవర్ వెంటనే బస్సు నిలుపుతారు.

# పాడి పరిశ్రమపై దృష్టి సారించాలి

కోనరావుపేట, అక్టోబరు 16 (సందేశం టైమ్స్) : రైతులు పాడి పరిశ్ర మ అభివృద్ధిపై దృష్టి సారించాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండలం పల్లిమక్తలో పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా, పశువు లకు గాలికుంటు నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ ఎం.హరితతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ రైతులు వ్యవసాయంతో పాటుగా పాడి పశువుల పెంప కంపై దృష్టి సారించాలని సూచించారు. దీంతో రైతులకు అదనపు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. జిల్లాలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సబ్సిడీపై 200 యూనిట్ల గేదెలను రైతులకు ఇటీవల పంపిణీ చేశామని గుర్తు చేశారు. పశు సంపదను కాపాడితే రైతుకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్న రైతులకు పశువులు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. మధ్య మానేరు రిజర్వాయర్ నిర్వాసి తులకు పాడి పరిశ్రమ కింద ఉపాధి కల్పించేం దుకు ఇటీవల ఆ శాఖ మంత్రిని కలిశామని వివరించారు. భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. సాగుకు అన్ని విధాలుగా మద్దతు గా నిలుస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందులు కలుగ కుండా అన్ని చర్యలు తీసుకుం టున్నామని వివరించారు. మల్కపేట రిజర్వాయర్ పనులు పూర్తి చేసి, కోనరావుపేట, ఎల్లారెడ్డిపేట మండలాలకు సాగు నీరు అందించి పంటలను కాపాడామని గుర్తు చేశారు. ఈ ఏడాది రిజర్వాయర్ లో రెండు టీఎంసీల నీటిని నిలువ ఉంచామని, వచ్చే ఏడాది మూడు టీఎంసీల నీటిని నిలువ పెట్టనున్నామని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. కాలువలు పూర్తి చేసి కోనరావుపేట మండలంలోని దాదాపు 10 గ్రామాలకు సాగునీటిని అందించామని గుర్తు చేశారు. మల్కపేట కు రూ. 12 కోట్ల బిల్లులు చెల్లించామని తెలిపారు. రుద్రంగి కలి కోట సూరమ్మ చెరువుకు రూ.75 కోట్లు మంజూరు చేయగా, పనులు వేగంగా ముందుకు వెళు _న్నాయని విప్ వెల్లడిం చారు. నాగారానికి రోడ్డు వేయించామని, పల్లిమక్తలో రూ. కోటి 50 లక్షలతో రోడ్డు వేయనున్నట్లు తెలిపారు.

# ఉపా?ధిలో అక్రమాలకు చెక్



ఆసిఫాబాద్, అక్టోబరు 16 (సందేశం టైమ్స్) : కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఉపా??ధి కూలీల ఈకేవైసీ నమోదు ప్రక్రియ జిల్లాలో వేగంగా కొనసాగుతోం ది. కూలీల ఆధార్ కార్డులను జాబ్ కార్డులతో ఈకేవైసీ చేసుకుంటేనే ఉపాధి పనులు కల్పించాల ని ప్రభుత్వం నిర్ణయించింది. దీని కోసం ఎన్ఆర్ ఈజీఎస్ మొబైల్ మానిటరింగ్ సిస్టం యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఉపాధి కూలీల ఆధార్ కార్డు, జాబ్ కార్డు వివరాలను నమోదు చేసి ముఖ గుర్తింపు ఫొటో తీసి యాప్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో కూలీలు తమ ఆధార్ కార్డులతో ఉపాధిహామీ సిబ్బందిని కలిస్తే ఈకేవైసీ నమోదు ప్రక్రియ పూర్తి చేస్తారు. ఇందుకోసం కూలీలు, ఆధార్ కార్డును తప్పనిసరిగా అప్‌డేట్ చేసుకోవాలి. ఈకేవైసీ పూర్తి చేయని కూలీలు ఇక నుంచి ఉ పాధి పనుల్లో అవకాశం కోల్పోతారు.

# ఐపీఎస్‌లలో 36శాతానికి పెరిగిన మహిళల వాటా

**తెలంగాణ నుంచి తగ్గిన ప్రాతినిధ్యం.. 4 నుంచి 1 శాతానికి చేరిక**

**నేషనల్ పోలీసు అకాడమీ డైరెక్టర్ అమిత్‌గర్గ్ వెల్లడి**

**తెలంగాణ, ఏపీలకు నలుగురు చొప్పున ఐపీఎసల కేటాయింపు**



హైదరాబాద్, అక్టోబరు 16 (సందేశం టైమ్స్) : దేశంలో ఐపీఎసలో చేరుతున్న మహిళల సంఖ్య ఐదేళ్లుగా పెరుగుతూ వచ్చి, ప్రస్తుతం 36శాతానికి చేరిందని సర్దార్ వల్లభ్‌భాయ్ నేషనల్ పోలీసు అకాడమీ డైరెక్టర్ అమిత్ గార్గ్ వెల్లడించారు. ఈ నెల 17న అకాడమీలో 77వ బ్యాచ్ ఐపీఎస్ అధికారుల పాసింగ్ అవుట్ పరేడ్ నిర్వహిస్తున్న క్రమంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 77వ బ్యాచ్‌లో మొత్తం 190 మందికి ఇన్‌డోర్, అవుట్‌డోర్ శిక్షణ ఇచ్చామని, వారిలో 174 మంది డైరెక్ట్ ఐపీఎసలు కాగా.. 16 మంది నేపాల్, భూటాన్, మాల్దీవులకు చెందిన పోలీసు అధికారులు ఉన్నారని చెప్పారు. దేశానికి చెందిన 174మందిలో 65మంది మహిళా అధికారులని.. ఐదేళ్ల క్రితం మహిళా అధికారులు 20.66 శాతంకాగా, ఈసారి 35.63 శాతానికి పెరిగిందని తెలిపారు. ఐపీఎసలో చేరుతున్న వారిలో గతంలో ఇంజనీరింగ్ చదివినవారు 69శాతం ఉండేవారని, ప్రస్తుతం 50శాతానికి తగ్గిందని.. ఆర్ట్స్, సైన్స్ గ్రూపుల నుంచి చేరుతున్నవారి సంఖ్య పెరిగిందని అమిత్‌గార్గ్ తెలిపారు. 25ఏళ్ల వయసులోపు ఐపీఎస్ సాధిస్తున్న యువత శాతం పెరుగుతోందని.. ఐదేళ్ల క్రితం ఇలాంటివారు 4శాతమే ఉంటే, ఈసారి 12శాతం ఉన్నారని తెలిపారు. మరోవైపు 28 ఏళ్లుదాటిన తర్వాత ఐపీఎసలో చేరుతున్నవారి సంఖ్య బాగా తగ్గిపోయిందని వెల్లడించారు. తెలంగాణ నుంచి ఐపీఎసకు ఎంపికవుతున్న వారి సంఖ్య గత ఐదేళ్లలో గణనీయంగా తగ్గిపోయిందని చెప్పారు. ఐదేళ్ల క్రితం 4శాతం ఉంటే, గత మూడేళ్లు 3శాతం, ఈసారి కేవలం ఒక్కశాతమే ఉన్నారని వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి కూడా 5శాతం నుంచి 3 శాతానికి ప్రాతినిధ్యం పడిపోయిందన్నారు. ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న పెనుసవాళ్లలో ఒకటైన సైబర్ క్రైమ్‌పై యువ ఐపీఎసలకు శిక్షణ ఇచ్చామని గార్గ్ తెలిపారు. ప్రస్తుత ఐపీఎస్ బ్యాచ్‌లో ఏపీకి చెందిన కొయ్యే చిట్టిరాజు, కాకుమాను అశ్విన్ మణిదీప్, కె.శ్రీనివాసులు, మద్రిపాటి నాగభరత్, మన్నం సుజిత్ సంపత్, తెలంగాణకు చెందిన అభిజిత్ పాండే, ఎస్.దీప్తిచౌహాన్ ఉన్నట్టు తెలిపారు. ఇక తెలంగాణ కేడర్‌కు రానున్న ఐపీఎసలలో.. ఆయేషా ఫాతిమా (ఎంపీ), సోహం సునీల్(మహారాష్ట్ర), మనీషా నెహ్రా (రాజస్థాన్), రాహుల్ కాంత్ (జార?ండ్) ఉన్నారు. ఏపీకి రానున్నవారిలో.. కాకుమాను అశ్విన్ మణిదీప్ (ఏపీ), జాదవ్‌రావ్ నిరంజన్ (మహారాష్ట్ర), జయశర్మ (ఢిల్లీ), తరుణ్ (హర్యానా) ఉన్నారు.

# సరిహద్దులో అక్రమ రవాణాకు అవకాశం ఇవ్వొద్దు




**అయిజ పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది కిట్‌లను పరిశీలిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు**

అయిజ, అక్టోబరు 16(సందేశం టైమ్స్) : సరిహద్దు ప్రాంతాల్లో ఎలాంటి అక్రమ రవాణాకు అవకాశం ఇవ్వకూడదని జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆ దేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా అయిజ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. పరిసరాల పరిశు భ్రత, సిబ్బంది బ్యారక్, స్టేషన్ రికార్డుల మెయింటెనె న్సను పరిశీలించారు. వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను అడిగి తెలుసుకున్నా రు. అధిక నేరాలు జరుగుతున్న ప్రాంతాలను బ్లాక్ స్పాట్లుగా గుర్తించి పగలు, రాత్రి బీట్ డ్యూటీల ద్వారా కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. కర్నాటక, రాయలసీమ ప్రాంతాలు సరిహద్దులుగా ఉన్న కారణంగా అక్రమ రవాణా జరుగకుండా నిఘా ఉంచాలని తెలిపారు. స్టేషన్‌కు వచ్చిన ప్రతీ దరఖాస్తును ఆన్‌లైన్‌లో ఉంచాలన్నారు. రౌడీషీటర్లపై, అనుమానితులపై నిఘా ఉంచాలని, గ్రామాల్లో తిరుగుతూ ప్రజలతో కలిసిపోవాలని, అలాంటప్పుడే మనకు పూర్తిస్థాయి సమాచారం వారి నుంచి అందు తుందన్నారు. సీసీకెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాల నివారణపై దృష్టి పెట్టాలన్నారు. బ్లూకోల్ట్ సిబ్బంది ప్రతి పాయింట్‌ను తనిఖీ చేయాలని 100 కాల్స్‌కు త్వరగా స్పందించాలని ఆదేశించారు. పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌లను బాధితులకు అందజేశారు. సీసీ కెమెరాలను ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ శంకర్, డీఎస్పీ మొగులయ్య, శాంతినగర్ సీఐ టాటాబాబు, ఎస్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు.

# చేపపిల్లల పంపిణీకి రంగం సిద్ధం

**- మళ్లీ పాత కాంట్రాక్టర్‌కే అప్పగింత**

**- ప్రభుత్వం నిర్ణయించిన ధరకంటే 12 పైసలు అధికం**



గద్వాల, అక్టోబరు 16(సందేశం టైమ్స్) : మత్స్యకారుల ఉపాధికి దోహదపడుతున్న ఉచిత చేపపిల్ల పంపిణీకి అధికారులు రం గం సిద్ధం చేశారు. ఇద్దరు కాంట్రాక్టర్‌లలో ఒకరు వెనకడుగు వేశారు. టెండర్ వేసే సమయంలో ఆయన ధర ఎక్కువగా ఉండ టంతో పాత కాంట్రాక్టర్‌కే మళ్లీ అప్పగించారు. ఇది ఆయనకు వరుగా నాల్గోసారి దక్కింది. ప్రభుత్వం 35-40 ఎంఎం చేపపిల్ల ధరను రూ.0.66పైసలు నిర్ణయించగా కాంట్రాక్టర్ రూ.0.68 పైసలకు నెగోషియేషన్ చేసుకున్నారు. అదేవిధంగా 80-100 ఎంఎం చేపపిల్ల ప్రభుత్వం ధర రూ.1.66 పైసలకు నిర్ణయించగా కాంట్రాక్టర్ రూ. 1.78పైసలకు దక్కించుకున్నా రు. తప్పని పరిస్థితిలో అధికారులు నెగోషియేషన్ చే శారు. మరో మూడు రో జులలో చేపపిల్లలు చెరువులకు చేరునున్నాయి.

**చలికాలం వస్తుండటంతో...**

చేపపిల్లల పంపిణీ ప్రతీ ఏటా ఆలస్యంగానే జరుగుతుండగా ఈ ఏడాది మరింత ఆలస్యం అయ్యింది. దీంతో చేపలు ఎదగ డం లేదు. చెరువులలో వదిలే చేప పిల్లల సైజు ఎక్కువగా 35-40ఎంఎం పొడవు ఉం టాయి ఇవి ఎదగడానికి ఆరు నెలల సమ యం పడుతుంది. ఆలోపు చెరువులలో నీటి మట్టం తగ్గిపోతుంది. దానికి తోడు చలికాలం ప్రారంభం కావడంతో చేప ఎదుగుదల తక్కువగా ఉంటుందని మత్స్యకారులు వాపోతున్నారు. ప్రతీ ఏటా 1.69కోట్ల చేప పిల్లల పంపిణీ జరిగేది. గతేడాది కాంగ్రెస్ ప్రభుత్వం దానిని సగానికి తగ్గించి 90లక్షలే పంపిణీ చేసింది. ఈ ఏడాది పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని నిర్ణయిచింది. 35-40ఎంఎం చేపపిల్లలు 54లక్షలు, 80-100 చేపపిల్లలు 1.15కోట్లను పంపిణీ చేయాలని లక్ష్యం పెట్టుకున్నారు. అయితే దీనిపై పూర్తి స్పష్టత రావాల్సి ఉంది.

# ఎట్టకేలకు నేటి నుండి మక్కల కొనుగోళ్లు



హైదరాబాద్ అక్టోబర్ 16(సందేశం టైమ్స్) : రాష్ట్రం లో ఎట్టకేలకు మార్క్ ఫెడ్ అధ్వర్యంలో మొక్క జొన్న కొనుగోళ్లు నేడు ప్రారంభంకానున్నాయి. ఈ మేరకు మార్క్‌ఫెడ్ నేతృత్వంలో గురువారం నాడు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో మొక్కజొన్న పంటకు సంబంధించి ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో సేకరణ జరగనుంది. ఇందుకు గాను మార్క్‌ఫెడ్ను నోడల్ ఏజెన్సీగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రం మొత్తం మీద 8.66 లక్షల టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇక మొక్కజొన్నకు కేంద్రం కనీస మద్దతు ధర 2,400 రూపాయలు కాగా, రాష్ట్రంలోని వివిధ మార్కెట్లలో వీటి కొనుగోలు ధర రూ.1,800 రూపాయల నుండి 2 వేల రూపాయల వరకూ ఉంది. ఈ పరిస్థితుల్లో మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాల కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ముందుగా వేసిన మొక్కజొన్న దిగుబడులను అమ్ముకునేందుకు గత నెల మూడో వారం నుంచే రైతులు మార్కెట్లోకి తీసుకురావడం ప్రారంభించారు. అయితే ఇప్పటి వరకూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారులు చెప్పిన రేటుకే అమ్ముకోవాల్సి వచ్చింది.



# క్రీడావార్తలు



## ఐపీఎల్ 2026లో కొత్తగా కనిపించనున్న కేన్ మామ!




న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ కేన్ విలియమ్సన్ అద్భుతమైన బ్యాటింగ్ తో క్రికెట్ లో ప్రత్యేకంగా ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించాడు. తాజాగా ఐపీఎల్ 2026లో కేన్ కోచ్‌గా తన రెండో ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు సిద్ధమయ్యాడు.'దీపం ఉ న్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలి' అనే సామెతను సినీ రంగానికి చెందిన వారు ఎక్కువగా పాటిస్తుంటారు. అలానే క్రీడా రంగంలో కూడా కొందరు ప్లేయర్లు ఇదే సూత్రాన్ని ఫాలో అవుతుంటారు. తాజాగా న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ కూడా ఐపీఎల్ లో తన కొత్త ఇన్నింగ్స్ ను ప్రారంభించనున్నాడు. మరి.. ఆ వివరాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం..న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ కేన్ విలియమ్సన్ అద్భుతమైన బ్యాటింగ్ తో క్రికెట్ లో ప్రత్యేకంగా ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించాడు. ఐపీఎల్ లో కూడా తన సత్తా చూపించాడు. ఇక తాజాగా ఐపీఎల్ 2026లో కేన్ కోచ్‌గా తన రెండో ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు సిద్ధమయ్యాడు.కెరీర్ చివరి దశలో ఉన్న కేన్ మామ.. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పకముందే.. భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్నాడు. విలియమ్సన్ ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున ఎన్నో సంచలన ఇన్నింగ్స్‌లు ఆడి చిరస్మరణీయ విజయాలు అందించాడు. అందుకే అందరూ ఆయన్ను ముద్దుగా కేన్ మామ అని పిలుచుకుంటారు. ఇక ఐపీఎల్ 2025 సీజన్‌లో అన్‌సోల్డ్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అప్ కమింగ్ సీజన్ లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుకు స్ట్రాటజిక్ అడ్వైజర్‌గా పనిచేయనున్నాడు. ఈ విషయాన్ని లక్నో ఓనర్ సంజీవ్ గోయెంకా సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. గత సీజన్‌లో లక్నో జటు మెంటార్, బౌలింగ్ కోచ్‌గా బాధ్యతల నిర్వర్తించిన టీమిండియా మాజీ క్రికెటర్ జహీర్ ఖాన్ తప్పుకోవడంతో అతని స్థానాన్ని కేన్ తో భర్తీ చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎల్ఎస్‌జీ హెడ్ కోచ్‌గా జస్టిన్ లాంగర్ ఉన్న విషయం తెలిసిందే.

## అహ్మదాబాద్‌లో కామన్వెల్త్ క్రీడలు




న్యూఢిల్లీ: భారత్‌లో మరో అంతర్జాతీయ క్రీడా పోటీల నిర్వహణకు రంగం సిద్ధమవుతోంది. ప్రతిష్ఠాత్మక కామన్వెల్త్ క్రీడలకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా నిలవడం దాదాపు ఖరారైంది. 2030వ సంవత్సరంలో జరిగే ఈ క్రీడలకు అహ్మదాబాద్‌ను ఎంపిక చేయాలని కామన్వెల్త్ ఎగ్జిక్యూటివ్ (కార్యనిర్వాహణ) బోర్డు ప్రతిపాదన చేసింది. వచ్చే నెల 26న స్కాట్లాండ్‌లోని గ్లాస్గోలో జరిగే కామన్వెల్త్ జనరల్ అసెంబ్లీలో దాదాపు పూర్తి సభ్యదేశాల అంగీకారంతో వేదిక ఖరారవుతుంది. ఇక ఈ క్రీడల ఆతిథ్యం కోసం నైజీరియాలోని అబూజా నగరం కూడా పోటీపడుతున్న విషయం తెలిసిందే. అయితే నైజీరియా 2034లో ఈ క్రీడల నిర్వహణకు వ్యూహాలు రూపొందించేందుకు తాము సహకరిస్తామని బోర్డు ఈ సందర్భంగా తెలిపింది. దీంతో భారత్‌కు ఆతిథ్య హక్కులు అప్పగించడం లాంఛనమేనని భావించాలి. కాగా 2010లో ఢిల్లీలో కామన్వెల్త్ క్రీడలు జరిగాయి. 2036 ఒలింపిక్స్‌ను అహ్మదాబాద్ వేదికగా నిర్వహించేందుకు గతేడాది అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీకి భారత్ తమ ఆసక్తి వ్యక్తీకరణ లేఖను అందించిన సంగతి తెలిసిందే. ఈ కామన్వెల్త్ క్రీడల కేటాయింపు జరిగితే అది ఒలింపిక్స్ ఆతిథ్య రేసులో భారత్‌కు ఎంతో ఉపయుక్తమవుతుంది. ఒలింపిక్స్, ఆసియా క్రీడల తర్వాత క్రీడారంగంలో మూడో అతిపెద్ద ఈవెంట్‌గా కామన్వెల్త్ క్రీడలు భాసిల్లుతున్నాయి. కామన్వెల్త్ క్రీడలు మొదటి సారిగా 1930లో కెనడా వేదికగా జరిగాయి. అహ్మదాబాద్ ఈవెంట్‌తో ఈ మెగా క్రీడలు వందేళ్లు పూర్తి చేసుకోనుండడం విశేషం.

భారత్ సత్తాకు నిదర్శనం

కామన్వెల్త్ క్రీడల ఆతిథ్యం దక్కడంపై భారత కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కేంద్ర క్రీడాశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ, ఒలింపిక్ సంఘం (ఐవోఏ) అధ్యక్షురాలు పీటీ ఉష హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ క్రీడా వేదికపై భారత్ సత్తా చాటుతుందనేందుకు ఇదే అతి పెద్ద నిదర్శనమని వ్యాఖ్యానించారు.'అంతర్జాతీయ క్రీడా యవనికపై భారత్‌ను అగ్రగామిగా నిలిపేందుకు ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న నిరంతర ప్రయత్నానికి ఇది నిదర్శనం' అని అమిత్ షా అన్నారు.'ప్రపంచ క్రీడల్లో భారత్ ఆధిపత్యాన్ని చాటుతుందనేందుకు ఈ క్రీడల ఆతిథ్యం దక్కడమే ఉదాహరణ' అని క్రీడామంత్రి మన్సుఖ్ మాండవీయ తెలిపారు.'వికసిత్ భారత్ 2047 దిశగా అద్భుత పురోగతి సాధిస్తున్నామని ఈ క్రీడల నిర్వహణ చాటిచెబుతుంది. అంతేకాదు.. ఈ క్రీడలు కామన్వెల్త్ దేశాల మధ్య భాగస్వామ్యాన్ని బలపరిచేందుకు గొప్ప అవకాశాన్ని అందిస్తాయి' అని ఉష వ్యాఖ్యానించింది.

## ఆసీస్‌కు పయనం



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాతో పరిమిత ఓవర్ల సిరీస్‌లో పాల్గొనేందుకు భారత జట్టు బుధవారం ఆ దేశానికి పయనమైంది. ఈ సిరీస్‌లో భాగంగా టీమిండియా, ఆసీస్ మూడు వన్డేలు, ఐదు టీ20లలో తలపడనున్నాయి. తొలుత వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. మొదటి వన్డే ఈనెల 19న పెర్త్‌లో జరగనుంది. తొలి విడతగా రోహిత్, విరాట్ కోహ్లీతోపాటు కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఓపెనర్ జైస్వాల్, వాషింగ్టన్ సుందర్, ధ్రువ్ జురెల్, పేసర్లు అర్ష్‌దీప్, ప్రసిద్, జట్టు సహాయ సిబ్బంది కొందరు ఆస్ట్రేలియా పయనమయ్యారు. ఉదయాన్నే భారత జట్టు బయలు దేరినా..ఆ సమయానికే క్రికెట్ అభిమానులు విమానాశ్రయానికి తరలి వచ్చి వీడ్కోలు పలకడం విశేషం. ప్రధాన కోచ్ గంభీర్, ఇతర సహాయ సిబ్బంది సాయంత్రం బయలు దేరారు. ఇక..ఈ సిరీస్‌లో వన్డే మ్యాచ్‌లకు ఎనలేని ప్రాధాన్యం ఏర్పడింది. కారణం..టెస్టులు, టీ20ల నుంచి రిటైర్ అయిన దిగ్గజ బ్యాటర్లు రోహిత్, కోహ్లీలు ఆసీస్‌తో సిరీస్ తర్వాత 50 ఓవర్ల ఫార్మాట్‌కూ వీడ్కోలు పలకనున్నారని ఇటీవల వార్తలు రావడమే. రో-కో ద్వయం వన్డే వరల్డ్ కప్‌లో పాల్గొంటారా అన్న ప్రశ్నకు..ఆ మెగా టోర్నీకి ఇంకా రెండున్నరేళ్ల సమయముందని వెల్లడించేతో రెండో టెస్ట్ తర్వాత మీడియా అడిగిన ప్రశ్నకు గంభీర్ బదులివ్వడం గమనార్హం. ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్‌లో రోహిత్, కోహ్లీ సత్తా మేరకు ఆడగలరన్న ఆశాభావాన్ని గంభీర్ వ్యక్తంజేశాడు.

హీరో..ఎలా ఉన్నావ్?

భారత జట్టు ఆస్ట్రేలియా పయనమైన సందర్భంగా న్యూఢిల్లీ విమానాశ్రయంలో సరదా సన్నివేశాలు చోటు చేసుకున్నాయి. వన్డే కొత్త కెప్టెన్ గిల్..రోహిత్ ఒకరి నొకరు హగ్ చేసుకున్నారు. రోహిత్ భుజంపై గిల్ చేయి వేయగా 'కొత్త హీరో.. ఎలా ఉన్నావ్' అని రోహిత్ నవ్వుతూ స్పందించాడు. విరాట్ పెద్దగా నవ్వుతూ గిల్‌కు షేక్‌హ్యాండ్ ఇవ్వడంతోపాటు కొత్త సారథిని భుజం తట్టి ప్రోత్సహించాడు. ఈమేరకు బీసీసీఐ వీడియో విడుదలజేసింది.

## ఆస్ట్రేలియా వన్డే టూర్..
## కింగ్ కోహ్లీ ట్వీట్..
## ఇక చెడుగుడే



ఇంటర్నెట్ డెస్క్: మైదానంలో దూకుడుకు పర్యాయ పదంగా నిలిచే కోహ్లీకి త్వరలో జరగనున్న ఆస్ట్రేలియా వన్డే టూర్ అత్యంత కీలకం అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ నేపథ్యంలో కోహ్లీ చేసిన భావోద్వేగ పూరిత ట్వీట్ ప్రస్తుతం సంచలనంగా మారింది. అభిమానులతో వ్యక్తిగత విషయాలను పెద్దగా పంచుకోని కోహ్లీ తను ప్రస్తుతం ఎదుర్కొంటున్న సంఘర్షణపై నెట్టింట కీలక వ్యాఖ్యలు చేశారు. దీంతో, ఇది ప్రస్తుతం వైరల్‌గా మారింది. అభిమానుల నుంచి పెద్ద ఎత్తున స్పందన వస్తోంది వైఫల్యానికి తాను ఇచ్చే నిర్వచనంపై కోహ్లీ ఈ పోస్టు పెట్టారు. 'ఓటమిని అంగీకరించినప్పుడే నిజమైన వైఫల్యం' అని కామెంట్ చేశారు. తనలో భావోద్వేగాల తీవ్రత ఎంతగా ఉందో చెప్పుకొచ్చారు. దీంతో, ఈ పోస్టుకు జనాల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. అనేక మంది కోహ్లీకి మద్దతుగా నిలిచారు.కోహ్లీ ఈ పోస్టు పెట్టిన కొద్దిసేపటికే వేల కొద్దీ లైకులు, కామెంట్స్ వచ్చిపడ్డాయి. కింగ్ కోహ్లీకి అండగా నిలుస్తూ ఫ్యాన్స్ పలు కామెంట్స్ చేశారు. పోరాటం మానొద్దని పిలుపునిచ్చారు. గతంలో జట్టు క్లిష్ట సమయాల్లో అతడు ప్రదర్శించిన పోరాట పటిమ, నాయకత్వ దక్షతను గుర్తు చేసుకున్నారు. 2027 ట్రోఫీని కోహ్లీ లేవనెత్తాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు.పెర్త్, అడలెయిడ్, సిడ్నీ వేదికల్లో ఆస్ట్రేలియాతో మూడు వన్డే సిరీస్‌లో భారత్ తలపడనుంది. ఆదివారం ఈ సిరీస్ మొదలు కానుంది. ఆ తరువాత మరో ఐదు టీ20 మ్యాచుల సిరీస్ కూడా ఉంది. అయితే, ఈ సిరీస్‌లో కోహ్లీతో పాటు రోహిత్ పునరాగమనం చేయనుండటంతో అభిమానుల్లో ఆసక్తి పతాక స్థాయికి చేరుకుంది. ఆస్ట్రేలియాలో కోహ్లీ విజృంభించేందుకు డిసైడయ్యాడని అభిమానులు చెబుతున్నారు. ఇందుకు తాజాగా ట్వీట్ నిదర్శనమని కామెంట్ చేస్తున్నారు.ఇక వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన రెండో క్రికెటర్‌గా కోహ్లీ నిలిచాడు. 57.88 సగటుతో 14,181 పరుగులు చేశారు. 93 స్ట్రైక్ రేటుతో 51 సెంచరీలు, 74 అర్ధశతకాలతో తన సత్తా చాటాడు. ఇక ఆస్ట్రేలియాలో ఆడిన 29 వన్డేల్లో కోహ్లీ 1327 పరుగులు చేశాడు. వన్డేల్లో ఆస్ట్రేలియాపై అతడి బెస్టు స్కోరు 133.

## వరుణుడి ఖాతాలో మరొకటి




కొలంబో: మహిళల ప్రపంచ కప్‌లో మరో మ్యాచ్‌ను వరుణుడు అడ్డుకున్నాడు. ఇంగ్లండ్-పాకిస్థాన్ జట్ల మధ్య బుధవారం ఇక్కడ జరిగిన మ్యాచ్ అర్ధాంతరంగా రద్దయింది. దాంతో రెండు జట్లకు చెరో పాయింట్ కేటాయించారు. వర్షంవల్ల మ్యాచ్‌ను 31 ఓవర్లకు కుదించగా..మొదట ఇంగ్లండ్ 133/9 స్కోరు చేసింది. ఛేదనలో పాకిస్థాన్ 6.4 ఓవర్లలో 34/0 స్కోరుతో ఉన్న దశలో మరోసారి భారీ వర్షం కురవడంతో అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేశారు. టాస్ కోల్పోయి తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 25 ఓవర్లలో 79/7 స్కోరుతో ఉన్న దశలో వర్షం వల్ల ఆటకు మూడున్నర గంటలు అంతరాయమేర్పడింది. దాంతో ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌ను 31 ఓవర్లకు కుదించారు. చివరి ఆరు ఓవర్లలో డీన్, ఆర్లాట్ 54 పరుగులు జోడించి జట్టుకు ఓ మోస్తరు స్కోరు అందించారు. కాగా..టోర్నీలో వర్షం వల్ల ఫలితం తేలని మూడో మ్యాచ్ ఇది. మంగళవారంనాడు శ్రీలంక-న్యూజిలాండ్ మ్యాచ్ కూడా రద్దయింది. అంతకుముందు ఈనెల నాలుగున శ్రీలంక, ఆస్ట్రేలియా నడుమ ప్రేమదాస స్టేడియంలో జరగాల్సిన మ్యాచ్ కూడా వర్షంతో రద్దు ఖాతాలో చేరింది.

## క్వార్టర్స్‌లో తన్వీ ఉన్నతి

గువాహటి: భారత షట్లర్లు తన్వీ శర్మ, ఉన్నతి హుడా, రక్షిత ప్రపంచ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప రౌండ్-16లో అడుగు పెట్టారు. బుధవారం జరిగిన బాలికల సింగిల్స్‌లో టాప్ సీడ్ తన్వీ 15-12, 15-7తో ఓయీ వినార్తో (ఇండోనేసియా)పై, ఉన్నతి 15-8, 15-5తో అలీస్ వాంగ్ (అమెరికా)పై, రక్షిత 11-15, 15-5, 15-8తో అలియా (సింగపూర్)పై నెగ్గారు. బాలుర సింగిల్స్‌లో జ్ఞాన దత్తా 11-15, 15-6, 15-11తో సూర్యాక్ష్ రావత్‌ని ఓడించాడు. డబుల్స్‌లో భార్గవ రామ్/విశ్వతేజ్ జంట ప్రీక్వార్టర్స్‌కు చేరింది. సాత్విక్ జోడీ బోణీ: డెన్మార్క్ ఓపెన్‌లో లక్ష్య సేన్, సాత్విక్ సాయిరాజ్/చిరాగ్ శెట్టి రెండో రౌండ్‌కు దూసుకెళ్లారు. సింగిల్స్‌లో లక్ష్య 10-21, 21-8, 21-18తో నాట్ గుయెన్ (ఐర్లాండ్)పై, డబుల్స్‌లో సాత్విక్ ద్వయం 17-21, 21-11, 21-17తో స్కాట్లాండ్ జోడీ క్రిస్టోఫర్/మాథ్యూపై నెగ్గారు.

# బిజినెస్



## తగ్గేదేలేదంటున్న పసిడి, వెండి ధరలు..




ఇంటర్నెట్ డెస్క్: బంగారం, వెండి ధరలు భగ్గుమంటున్నాయి. అంతర్జాతీయంగా పసిడికి పెరిగిన డిమాండ్, భారత్‌లో పండుగ సీజన్ వెరసి బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. అమెరికాలో ఫెడ్ వడ్డీ రేట్లలో కోత ఉంటుందన్న అంచనాలు, చైనాతో కొనసాగుతున్న ఆర్థిక ప్రతిష్టంభన కారణంగా ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడి సాధనమైన బంగారంపై పెట్టుబడులు కుమ్మరిస్తున్నారు. ఫలితంగా అంతర్జాతీయంగా ఔన్స్ పసిడి ధర 4,200 డాలర్ల వద్ద తచ్చాడుతోంది . భారత్‌లోనూ ధన్‌తేరస్, దీపావళి పండుగల కారణంగా గత కొద్ది రోజులుగా ధరల్లో ర్యాలీ కనిపిస్తోంది. నిన్నటితో పోలిస్తే నేడూ పసిడి, వెండి ధరల్లో పెరుగుదల కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 6.30 గంటలకు 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,29,450గా ఉంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,18,660కు ఎగబాకగా, 18 క్యారెట్ పసిడి కూడా 97,090కు పెరిగింది. వెండి కూడా రికార్డు స్థాయికి చేరుకుంది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ.1,90,100గా ఉంది. అయితే, 10 గ్రాముల ప్లాటినం ధర మాత్రం స్వల్పంగా తగ్గి రూ.46,810గా ఉంది.

## వచ్చే ఐదేళ్లలో రూ 45000 కోట్ల పెట్టుబడులు




ముంబై: దక్షిణ కొరియా వాహన తయారీ దిగ్గజం హ్యుండయ్ మోటార్ భారత అనుబంధ విభాగం హ్యుండయ్ మోటార్ ఇండియా భారీ ప్రణాళికను ప్రకటించింది. తదుపరి దశ వ్యాపార వృద్ధి కోసం వచ్చే ఐదు ఆర్థిక సంవత్సరాల్లో (2029-30 నాటికి) భారత మార్కెట్లో రూ.45,000 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు కంపెనీ ప్రెసిడెంట్, సీఈఓ జోస్ మునోజ్ బుధవారం వెల్లడించారు. అందులో 60 శాతం పెట్టుబడులను ప్రొడక్ట్ అండ్ ఆర్ అండ్ డీ కోసం, మిగతా 40 శాతం తయారీ సామర్థ్యం పెంపు, ప్లాంట్ల అప్‌గ్రేడేషన్ కోసం వినియోగించనున్నట్లు ఆయన చెప్పారు. హ్యుండయ్ మోటార్ ఇండియా స్టాక్ మార్కెట్లో లిస్టయ్యాక తొలిసారిగా ఏర్పాటు చేసిన వాటాదారుల సమావేశంలో మునోజ్ మాట్లాడారు. 2030 నాటికి భారత్‌ను తమ రెండో అతిపెద్ద మార్కెట్‌గా చేసుకోవాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం హ్యుండయ్‌కి భారత్ మూడో అతిపెద్ద మార్కెట్‌గా ఉంది. కంపెనీ ప్రపంచవ్యాప్త విక్రయాల్లో భారత్ వాటా 15 శాతంగా ఉంది. 2029-30 ఆర్థిక సంవత్సరం నాటికి భారత మార్కెట్లోకి 7 కొత్త కార్లు సహా 26 మోడళ్లను విడుదల చేయనున్నట్లు మునోజ్ తెలిపారు. అందులో భాగంగా సంస్థ ఓ మల్టీ యుటిలిటీ వెహికిల్ (ఎంయూవీ), ఆఫ్ రోడ్ స్పోర్ట్స్ యుటిలిటీ వెహికిల్ (ఎసయూవీ) సైతం ప్రవేశపెట్టనుంది. అలాగే, దేశీయ డిజైనింగ్‌తో అభివృద్ధి చేసి, తయారు చేసిన ఎలక్ట్రిక్ ఎస్‌యూవీని భారత మార్కెట్ కోసం 2027లో అందుబాటులో తేవాలనుకుంటోంది. హ్యుండయ్ మోటార్ తన లగ్జరీ కార్ బ్రాండ్ జెనిసిస్‌ను 2027 నాటికి భారత మార్కెట్లోకి విడుదల చేయాలనుకుంటోంది. భారత్‌లో కంపెనీ విక్రయాలను మరింత పెంచేందుకు తమ సేల్స్ ఫైనాన్స్ విభాగం హ్యుండయ్ క్యాపిటల్ వచ్చే ఏడాది రెండో త్రైమాసికంలో భారత్‌లోకి ప్రవేశించనుందని, దశలవారీగా ఈ విభాగాన్ని విస్తరింపజేయనున్నట్లు మునోజ్ తెలిపారు.

ఆదాయంలో ఎగుమతుల వాటా 30 శాతానికి పెరిగింది. వార్షిక ఆదాయం 1.5 రెట్ల పెరిగి రూ.లక్ష కోట్ల మైలురాయిని దాటింది. భారత్‌లో మార్కెట్ వాటాను 15 శాతానికి పెంచుకోవడం. కంపెనీ షోరూమ్‌లు, సర్వీసుల నెట్‌వర్క్‌ను దేశంలోని 85 శాతం జిల్లాలకు విస్తరించడం. మొత్తం భారత విక్రయాల్లో గ్రామీణ మార్కెట్ వాటాను 30 శాతానికి పెంచుకోవడం.

## సంవత్ 2081లో ఐపీఓల జోరు




న్యూఢిల్లీ: ఈ దీపావళితో ముగిసే 'సంవత్ 2081' (నవంబరు, 2024-అక్టోబరు, 2025) ఐపీఓ మార్కెట్‌కు బాగానే కలిసొచ్చింది. ఈ కాలంలో 103 ప్రధాన కంపెనీలు ప్రైమరీ మార్కెట్ ద్వారా రూ.1.75 లక్షల కోట్ల నిధులు సమీకరించా యి. సంవత్, 2080తో పోలిస్తే ఐపీఓకు వచ్చిన కంపెనీల సంఖ్య 229 తగ్గినా సమీకరించిన నిధులు మాత్రం రూ.1.08 లక్షల కోట్ల నుంచి రూ.1.75 లక్షల కోట్లకు పెరగడం విశేషం. ఇందు లో 12 కంపెనీల ఐపీఓలు మదుపరులకు భారీ లాభాలు పంచి ఇచ్చాయి. ఈ సంవత్‌లో బీఎస ఈ ఎస్ఎంఈ ప్లాట్‌ఫాం ద్వారా 343 ఎస్ఎంఈలు రూ.10,399.71 కోట్లు సమీకరించాయి. ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ రికార్డు: ఇటీవల మార్కెట్‌కు వచ్చిన ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఐపీఓ మదుపరులకు మంచి లాభాలు పంచింది. ఐపీఓ కూడా సూపర్ డూపర్ హిట్టయింది. ఐపీఓ ద్వారా రూ.11,607 కోట్లు సమీకరించాలని భావించగా, మదుపరుల నుంచి రూ.4.5 లక్షల కోట్లకు బిడ్స్ వచ్చి భారత ఐపీఓ చరిత్రలో కొత్త రికార్డు నమోదు చేసింది.


మెరుపులు: సంవత్, 2081లో జనవరిలో రూ.90 అప్పర్ ప్రైస్‌బ్యాండ్‌తో జారీ చేసిన స్టాలియన్ ఇండియా ఫ్లోరోకెమికల్స్ కంపె నీ షేర్లు ప్రస్తుతం బీఎసఈలో రూ.395.75 వద్ద ట్రేడవుతున్నాయి. బుధవారం సైతం ఈ కంపెనీ షేర్లు 9.99 శాతం లాభాలతో ముగిశాయి. దీనికి తోడు జింకా లాజిస్టిక్స్ సొల్యూషన్స్, క్వాలిటీ పవర్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్, ఆదిత్య ఇన్ఫోటెక్, ఏథర్ ఎనర్జీ కంపెనీల ఐపీఓలూ మదుపరులకు 34% శాతం నుంచి 275% వరకు లాభాలు పంచాయి. డీఐఐల అండ: ఈ ఏడాది ప్రారంభం నుంచి ఎఫ్‌పీఐలు మన ఈక్విటీ మార్కెట్ నుంచి రూ.2.03 లక్షల కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. ఇదే సమయంలో బ్యాంకులు, దేశీయ ఆర్థిక సంస్థలు, బీమా కంపెనీలు, పెన్షన్ ఫండ్స్, మ్యూచువల్ ఫండ్స్ వంటి దేశీయ సంస్థాగత మదుపరులు రూ.6 లక్షల కోట్ల విలువైన షేర్లను కొనుగోలు చేశారు. గత ఏడాది మొత్తంతో పోలిస్తే ఇది రూ.74,000 కోట్లు ఎక్కువ. డీఐఐలు గతంలో ఎన్నడూ ఇంత పెద్ద మొత్తంలో షేర్లను కొనుగోలు చేయలేదు.

## 13 నెలల గరిష్ఠానికి వాణిజ్య లోటు



న్యూఢిల్లీ: ఈ ఏడాది సెప్టెంబరులో వాణిజ్య లోటు 11 నెలల గరిష్ఠ స్థాయి 3,215 కోట్ల డాలర్లకు పెరిగింది. గత నెలలో ఎగుమతులు 6.74% వృద్ధితో 3,638 కోట్ల డాలర్లకు పరిమితం కాగా.. దిగుమతులు మాత్రం ఏకంగా 16.6% పెరిగి 6,853 కోట్ల డాలర్లకు చేరడం ఇందుకు కారణం. కేంద్ర వాణిజ్య శాఖ బుధవారం విడుదల చేసిన డేటా ప్రకారం.. ఈ ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 3.02% వృద్ధితో 22,012 కోట్ల డాలర్లకు చేరాయి. దిగుమతులు కూడా 4.53% పెరుగుదలతో 37,511 కోట్ల డాలర్లకు ఎగబాకాయి. ఫలితంగా వాణిజ్య లోటు 15,499 కోట్ల డాలర్లుగా నమోదైంది. గతనెలలో బంగారం దిగుమతులు 960 కోట్ల డాలర్లకు పెరిగాయి.

## పవర్‌మెక్ ప్రాజెక్ట్సకు భెల్ ఆర్డర్




హైదరాబాద్ : పవర్‌మెక్ ప్రాజెక్ట్స్ లిమిటెడ్‌కు (పీఎంపీఎల్) భెల్ నుంచి భారీ ఆర్డర్ లభించింది. తెలంగాణలోని పెద్దపల్లిలో ప్రస్తుతం నడుస్తున్న 2600 మెగావాట్ల ప్రాజెక్టుకు విస్తరణగా చేపట్టిన 1800 మెగావాట్ల ప్లాంట్‌లో బ్యాలెన్స్ ఆఫ్ ప్లాంట్ ప్యాకేజి కింద స్టేజ్ 2 నిర్మాణ కాంట్రాక్టును పీఎంపీఎల్‌కు ఈపీఎస్ విధానంలో భెల్ ఇచ్చింది. కాంట్రాక్టు విలువ రూ.2,500 కోట్లు.

## హెరిటేజ్ ఫుడ్స్ లాభం రూ 51 కోట్లు

హైదరాబాద్ : హెరిటేజ్ ఫుడ్స్ వర్తమాన ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో రూ.1112.50 కోట్ల కన్సాలిడేటెడ్ ఆదాయంపై రూ.50.99 కోట్ల కన్సాలిడేటెడ్ లాభం ఆర్జించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ ఆర్జించిన ఆదాయం రూ.1019.52 కోట్లు కాగా లాభం రూ.48.62 కోట్లు. వార్షిక ప్రాతిపదికన లాభం 4.87% పెరిగినట్టు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ఇదే కాలంలో వ్యయాలు రూ.957.49 కోట్ల నుంచి రూ.1059.2 కోట్లకు పెరిగినట్టు పేర్కొంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, అధిక సేకరణ వ్యయాలు వంటి సవాళ్ల నేపథ్యంలో సైతం తాము 9% ఆదాయ వృద్ధిని సాధించామని తెలియచేసింది. పాల సేకరణ 2.1% క్షీణించి రోజుకి సగటున 16.1 లక్షల లీటర్లకు తగ్గిందని, అయితే సేకరణ వ్యయాలు మాత్రం 6.3% పెరిగి లీటర్ రూ.42.8కి చేరాయని వివరించింది. పాల లభ్యత పెరగడంతో పాటు జీఎస్‌టీ ప్రభావం, పండుగ సీజన్ డిమాండు, సీజనల్ రికవరీతో ద్వితీయార్ధం బలంగా ఉంటుందని భావిస్తున్నట్టు కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారా బ్రాహ్మణి చెప్పారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006